

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 02 నవంబర్ 2023 | www.navatelangana.com

కుదరని సయోధ్య

- పటాన్‌చెరు, నారాయణఖేడ్‌లో సిగపట్లు
- నర్సాపూర్‌లో చల్లారని అసమ్మతి
- కొత్తవాళ్లకిస్తే పాతవాళ్లు..
- పాతవాళ్లకిస్తే కొత్తవాళ్ల దారెటు..?
- పటాన్‌చెరులో నీలం మధుముదిరాజ్ వర్సెస్ కాట శ్రీనివాస్‌గౌడ్
- నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డి వర్సెస్ షెట్కార్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్‌లో సీట్ల కేటాయింపుల్లో సయోధ్య కుదరట్లేదు. ఆ పార్టీలో నెలకొన్న అసమ్మతి సెగలు చల్లారట్లేదు. అసమ్మతుల బుజ్జగింపులు ఫలించట్లేదు. ఇవన్నీ ఆ పార్టీ నేతల మధ్య దూరం పెంచుతాయా..? లేక టీ కప్పులో తుఫాన్ మాదిరి చల్లారిపోతాయా..? అనేది మరో రెండు మూడు రోజుల్లో తేలనుంది. నారాయణఖేడ్, పటాన్‌చెరు అభ్యర్థుల ఖరారులో మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్ అధిష్టానం గెలుపు వీరులెవరనే లెక్కలేస్తోంది. బలాబలాలపై లెక్కలేస్తోంది. చిక్కుముడిగా మారిన పటాన్‌చెరు, నారాయణఖేడ్ అభ్యర్థుల ఖరారు విషయంలో ఒక అంచనాకు రాకపోవడంతో ఆశావాహుల్లో టెన్షన్ పెరగుతోంది. రెండో జాబితాలో పేరు లేకపోవడంతో గల ఎన్నికల్లో పోటీ చేసిన

2లో...

రైతును రాజు చేసిన బీఆర్ఎస్



2లో...

భెల్‌లో మోగిన కమ్యూనిటీ సెంటర్ ఎన్నికల నగారా



2లో...

ఓటుపై చైతన్యం



2లో...

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలి

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన

2లో...




విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

2లో...





మినీ ఇండియా

- ఆసియా ఖండంలోనే పేరుగాంచిన పారిశ్రామిక ప్రాంతం
- పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం మినీ భారతం
- నియోజకవర్గంలో ఐదు మండలాలు, మూడు మున్సిపాలిటీలు
- 2009లో పటాన్ చెరు నియోజకవర్గం ఏర్పాటు
- - ఇప్పటివరకు మూడుసార్లు ఎన్నికలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పునర్వ్యవస్థీకరణలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతాన్ని 2009లో నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం,

2లో...

మీకు తెలుసా !

ఇసుక లారే వాహనం

నవ తెలంగాణ -గజ్వేల్

ఇసుక లారే ఎమ్మెల్యేకు ప్రత్యేక వాహనం.. ఆదర్శప్రాయుడిగా గజ్వేల్ మాజీ శాసనసభ్యులు గజ్వేల్ సైదయ్య పేరు ప్రతిష్టలు తెచ్చు కున్నారు. ఆయన గజ్వేల్ ఎస్సీ రిజర్వేషన్ నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఏకతాటిగా గెలుపొందారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలంటే ఆ రోజుల్లో ప్రత్యేక వాహనాలు లేకపోవ డం.. ఆయన ఆర్థికంగా లేకపో వడంతో గజ్వేల్ సైదయ్య అసెంబ్లీ సమావేశాలకు కొడకం డ్ల గ్రామం వద్ద ఇసుక లారీ వెక్కి అసెంబ్లీకి, సెక్రటేరి యట్‌కు వెళ్లేవారు. గజ్వేల్ సైదయ్య మాత్రం నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికైన ఆయన కారు ఉపయోగించలేదు. ఇసుక లారీల డ్రైవర్లు ఆయన వద్ద కిరాయి తీసుకున్నందుకు వెనకాడేవారు. కొడకండ్లలో ఆయన ఇక్కడ ఎమ్మెల్యే అంటూ చెప్పేవారు. అందరితో నవ్వుతూ ముచ్చట పెట్టేవాడని లారీల డ్రైవర్లు ఇప్పటికీ చర్చించుకోవడం కనిపిస్తోంది.



రైతును రాజు చేసిన బీఆర్ఎస్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ - నార్సింగి

కాంగ్రెస్ హయాంలో చెరువులు ఎప్పుడు నిండుతాయో అని మత్స్యకారులు ఎదురు చూసే వారని, నేడు చెరువులు ఎప్పుడు ఎండుతాయో, అడుగున ఉండే పెద్ద కొర్ర మీను చాపలు ఎప్పుడు పట్టాలో అని ఎదురు చూస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మండలంలోని ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి అమానుష చర్య అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో బతకలేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్లారని, నేడు పక్క రాష్ట్రాల వారు మన రాష్ట్రానికి బతకడం కోసం వలస వస్తున్నారని తెలిపారు. ఒకరు మూడు గంటల కరెంటని, ఒకరు రైతు బంధు దండగ అంటున్నారని, టీడీపీ హయాంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్‌లను స్వంతంగా కొనుక్కోవాల్సి వచ్చేదని, కాంగ్రెస్ కరెంటు బిల్లు అని, నీళ్ల బిల్లు అని రైతులకు దోచుకునేదని గుర్తు చేశారు. రైతులకు మీటర్లు బిగించాలని బీజేపీ అంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం రైతులకు పైసలు ఇస్తుందని, ఉచిత కరెంటు, పంటలకు గిట్టుబాటు ధర ఇస్తుందని, రైతులను రాజును చేసిన ఘనత కేసీఆర్‌దే నని అన్నారు. ఇతర పార్టీల మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. రైతుల కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీ కే గతం లో కంటే భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కంటా రెడ్డి తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, రమణ, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మినీ ఇండియా

(మొదటి పేజీ తరువాయి)

జిన్నారం మండలాలతో కలిపి పటాన్‌చెరు నియోజకవర్గం ఏర్పడింది. దేశంలోని నలుమూలల నుంచి ఉపాధి కోసం వచ్చిన విభిన్న సంస్కృతుల మిలితంతో ఆసియా ఖండంలోనే మినీ ఇండియాగా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం ఖ్యాతి గడించింది. 2009లో ఏర్పడ్డ పటాన్‌చెరు నియోజకవర్గానికి కాంగ్రెస్ నుండి టి.నందీశ్వర్ గౌడ్, టిడిపి అభ్యర్థి సపానదేవ్‌పై స్వల్ప మెజారిటీతో గెలిచి తొలి శాసనసభ్యులుగా చట్టసభలోకి అడుగు పెట్టారు. 2014లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన తొలి శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా గూడెం మహిపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. 2018లో సైతం రెండోసారి మహిపాల్‌రెడ్డి గెలుపొందారు. పటాన్‌చెరు నియోజకవర్గం పూర్తిగా పారిశ్రామిక ప్రాంతం కావటంతో దేశంలోని 28 రాష్ట్రాల, వివిధ ప్రాంతాల విభిన్న సంస్కృతులకు చెందిన ప్రజలు ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. రాజధాని నగరానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్‌చెరు పూర్తిగా వ్యవసాయ రహిత పారిశ్రామిక రంగ ప్రాంతం. పారిశ్రామికంగా, రియల్ ఎస్టేట్‌పరంగా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, జిన్నారం, గుమ్మడిదలతో పాటు మూడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేట్ డివిజన్లలో మొత్తం 3,90,704 మంది ఓటర్లు ఉన్నారు. గుమ్మడిదల మండలంలో పురుషులు 15297 మంది, మహిళలు 15478 మంది, ట్రాన్స్ జెండర్స్ 8 మంది, జిన్నారం మండలంలో పురుషులు 29785 మంది, మహిళలు 26029 మంది, ట్రాన్స్‌జెండర్ 11 మంది, అమీన్‌పూర్ మండలంలో పురుషులు 47455 మంది, మహిళలు 426 94 మంది, ట్రాన్స్ జెండర్ 52 మంది, పటాన్‌చెరు మండలంలో 58771 మంది, మహిళలు 553 40 మంది, ట్రాన్స్ జెండర్ 4 మంది, రామచంద్రాపురం మండలంలో పురుషులు 50324 మంది, మహిళలు 49455 మంది, ట్రాన్స్‌జెండర్ 1 ఓటర్లు ఉన్నారు.

ఎడ్లబండ్ల ర్యాలీతో 'ఓటు'పై చైతన్యం

నవతెలంగాణ-కంది



ఓటు వేయడానికి ప్రజలను చైతన్యవంతం చేసే ప్రయత్నం లో డీఆర్ఓ నగేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎడ్లబండ్లతో వినూత్న రీతిలో ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రంలోని ఐఐటి కంది నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు ఎడ్లబండ్లతో భారీ ర్యాలీ నిర్వహించి.. ఓటుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నగేష్ ఆర్డీఓ రవీందర్ రెడ్డి, కంది తహసీల్దార్ విజయలక్ష్మి, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

జోగిపేట పీజీ విద్యార్థికి గోల్డ్‌మెడల్

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పీజీ కళాశాలలో మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులో ఉస్మానియా యూనివర్సిటీ మొదటి ర్యాంక్ సాధించిన పన్నీరు మమతకు గోల్డ్ మెడల్ లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని వర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పన్నీరు మమతకు గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందజేశారు. కళాశాలలో చదివిన విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందని ఉస్మానియా డైరెక్టర్, ప్రొఫెసర్ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ తెలిపారు.

కాంగ్రెస్‌లో కుదరని సయోధ్య

(మొదటి పేజీ తరువాయి)

నాయకుల అనుచరుల్లో తీవ్ర నిరాశ నెలకొందంటున్నారు. నామినేషన్ల ప్రక్రియ షురూ కానున్నా అభ్యర్థుల్ని ప్రకటించకపోవడంతో కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. పటాన్‌చెరు నియోజకవర్గం అభ్యర్థి ఖరారు విషయంలో నెలకొన్ని పంచాయతీ కొలిక్కి వస్తుందా లేక ముదిరి వీధిన పడుతుందా చూడాలి. తుది జాబితాలో కాంగ్రెస్ టికెట్ కాటం శ్రీనివాస్ గౌడ్‌కు ఇస్తారా లేక కొత్తగా పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్‌కు ఇస్తారా అనే విషయం ఉత్కంఠ లేపుతోంది. పటాన్‌చెరులో ఆ ఇద్దరు నాయకులకూ పట్టుంది. ఎవరికిచ్చినా మరొకరు రాజకీయంగా ప్రాధాన్యతను కోల్పోతారనే వాదన ఉంది. కాట శ్రీనివాస్ గౌడ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అయినా నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి చేస్తూ క్యాడర్‌ను కాపాడుకున్నారు. రెండో జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో ఆయన అనుచరులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. శ్రీనన్నకు టికెట్ ఇవ్వకపోతే కాంగ్రెస్ గెలవలేదని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. నియోజకవర్గంలో బలమైన పట్టున్న కాటకు గత ఎన్నికల్లోనూ చివరి క్షణాల్లో బీఫాం ఇచ్చారు. ఆలస్యం కావడం వల్ల ప్రచారంలో వెనకబడ్డారనే అభిప్రాయముంది. ఈ సారి కూడా చివరి వరకూ టికెట్ కన్‌ఫం కాకపోయే సరికి ఆయన అనుచరుల్లో ఆందోళన పెరుగుతోంది. మరో పక్క నీలం మధు ముదిరాజ్ కూడా టికెట్ కోసం పట్టుపడుతున్నారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరింది కూడా టికెట్ వస్తుందనే నమ్మకంతోనే అని ఆయన అనుచరులు చెబుతున్నారు. ముదిరాజ్ సామాజికవర్గం ఓట్లతో పాటు రూరల్‌లో పట్టున్న నీలంకు టికెట్ ఇస్తే గెలుస్తామనే అంచనాలున్నాయి. అందుకే ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇవ్వాలనేది తేల్చలేకపోతున్నారు. నీలం మధు తరపున ఓ ఫార్మా కంపెనీ ప్రతినిధులు ప్రయత్నాలు సాగిస్తుండగా కాట శ్రీనివాస్ కోసం మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ్మ పట్టుపడుతున్నారని చెబుతున్నారు.

నారాయణఖేడ్‌లో కింకర్తవ్యం

నారాయణఖేడ్‌లో టికెట్ కోసం గట్టి పోటీ ఉంది. సంజీవరెడ్డికి టికెట్ వస్తుందనే చర్చ ఉంది. మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ కూడా గట్టిగా పట్టుపడుతున్నారు. వీరిలో ఎవరికిచ్చినా మరొకరు సహకరించకపోవచ్చనే చర్చ ఉంది. ఆ ఇద్దరు నాయకులకూ నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది. ఇద్దరు ఐక్యంగా పార్టీ కోసం పనిచేసేలా అధిష్టానం సర్దిచెబుతోంది. కలిసి పోవాలనే ప్రయత్నాలు ఫలిస్తాయా లేక ఒకరికిస్తే మరొకరు దూరమవుతారా అనేది క్యాడర్‌ను అయోమయానికి గురి చేస్తోంది. ఆ ఇద్దరు నాయకులు చీలిపోతే బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అవకాశంలేకపోలేదు. లేదు ఇద్దరు కలిసిపోతే మాత్రం బీఆర్ఎస్‌ను ఢీకొనడం కష్టమేమీ కాదనే అభిప్రాయముంది.

నర్సాపూర్‌లో ఆ ముగ్గురు కలిసి నడిచేరా..

నర్సాపూర్ టికెట్ ఆశించిన గాలి అనిల్‌కుమార్, ఆంజనేయులు గౌడ్ ఇతర నాయకులు అసమ్మతిగా ఉన్నారు. ఆవుల రాజిరెడ్డిని అభ్యర్థిగా పార్టీ ప్రకటించింది. దీంతో ఆ ముగ్గురు ఆశావాహులు అలకబూనారు. అభ్యర్థిని మార్చి బీఫాం ఇవ్వకూడదంటూ ప్రకటించారు. రాజిరెడ్డికే టికెట్ ఇస్తే తమలో ఒకరు పోటీకి దిగుతామని హెచ్చరించారు. దీంతో నర్సాపూర్‌లో ఆ ముగ్గురు నాయకులు రాజిరెడ్డికి మద్దతిస్తారా లేదో అనే టెన్షన్ కాంగ్రెస్ క్యాడర్‌లో కనిపిస్తుంది.

పాలస్తీనాపై ఇజ్రాయల్ దాడులు ఆపాలి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

పాలస్తీనా గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిద్దిపేట జిల్లా సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల అండతో ఇజ్రాయిల్ పాలస్తీనా గాజాపై దాడి చేసి వేలాది మంది ప్రజల్ని పొట్టన పెట్టుకుంటున్నారని, ఐక్యరాజ్యసమితి తీర్మానాలను కూడా పట్టించుకోకుండా పాలస్తీనాపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. యుద్ధాలతో ప్రపంచశాంతికి విఘాతం కలుగుతుందన్నారు. ప్రపంచ దేశాలు పాలస్తీనాకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఏఐఏడబ్ల్యుయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జాలిగపు శిరీష, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్, చెప్యాల సంతోష్, రైతు సంఘం జిల్లా నాయకులు బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-గజ్వేల్

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ మార్గదర్శకత్వంలో గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్ నియోజకవర్గం వారిగా ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. శిక్షణ విషయములో అధికార సిబ్బంది పలు విషయాలు తెలుసుకోవాలన్నారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎడ్యుకేషన్ హబ్ లోగల మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ రెండవ రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో బ్యాచ్‌ల వారిగా శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ విషయములో అధికారులు చిత్తశుద్ధితో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతి అధికారికి ఎలాంటి చిన్న సమస్య ఎదురైన డైరీలో నోట్ చేసుకొని పై అధికారులతో చర్చించి పరిష్కరించాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో ఏ ఒక్కటి వదలకుండా తప్పనిసరిగా వందకు వంద శాతం ఎన్నికల ప్రక్రియ గుర్చి నెరవేర్చాలన్నారు. ఈ శిక్షణలో ఈవీఎం మిషన్లను బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ మిషన్ల గుర్చి వాటి అనుసంధానం ప్రక్రియ, వీవీ ప్యాట్ మిషన్ లో పేపర్ అమర్చే విధానం, కంట్రోల్ యూనిట్ ఆపరేట్ చేసే దశల గుర్చి మాస్టర్ ట్రైనర్స్ అధికారులకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శక ప్రకారం ఎలా ఆపరేట్ చేయాలో క్షుణ్ణంగా నేర్పుకోవాలన్నారు. శిక్షణ అధికారులను ప్రశ్నలు అడుగుతు వారి నుండి వచ్చే సమాధానాలను రాబట్టారు. కలెక్టర్ వెంట సిద్దిపేట గజ్వేల్ ఆర్వోలు రమేష్ బాబు, బన్సీలాల్, ఏఆర్వోలు దిలీప్ కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

భేల్‌లో మోగిన కమ్యూనిటీ సెంటర్ ఎన్నికల నగారా

నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్ కంపెనీలో కమ్యూనిటీ సెంటర్ ఎన్నికలకు యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక్కడ యూనియన్ ఎలక్షన్ల తర్వాత అంతస్థాయిలో జరిగేది కమ్యూనిటీ సెంటర్ ఎన్నికలే. కంపెనీ యాజమాన్యం తరఫున నామినేటెడ్‌గా అధ్యక్ష పదవిని కేటాయిస్తారు. ప్రధాన కార్యదర్శి, స్పోర్ట్స్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, లిటరరీ సెక్రటరీ మరియు ఐదు ఎగ్జిక్యూటివ్ మెంబర్లకు గాను ఎన్నికలను నిర్వహిస్తారు. అధికారికంగా యూనియన్ల తరుపున అభ్యర్థులను నిలబడనప్పటికీ.. ఈ ఎన్నికలను అన్ని యూనియన్లు ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ తరుపున మద్దతుతో నిలబడిన అభ్యర్థులను రంగంలోకి దించుతారు. ఎలాగైనా తమ యూనియన్ మద్దతు పలికిన అభ్యర్థులే గెలవాలని శ్రమిస్తుంటారు. కులాలవారీగా, మతాలవారీగా, ప్రాంతాలవారీగా, సెక్షన్ల వారీగా రంగంలో నిల్చున్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ మార్గాల ద్వారా ప్రయత్నిస్తుంటారు. ప్రధానంగా ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ తీవ్రంగా ఉంటుంది. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అభ్యర్థి కమ్యూనిటీ సెంటర్‌ని దాదాపుగా ఆయనే ముందుండి కార్యవర్గాన్ని కలుపుకొని నడిపిస్తుంటారు. నవంబర్ 4న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఎన్నికలు జరిపించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. కంపెనీలో, టౌన్‌షిప్‌లో ఎక్కడ చూసినా రంగంలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను తమకు ఓటు వేయాలని వివిధ రూపాలలో ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికైన కార్యవర్గం రెండేండ్ల పాటు తమ విధులను నిర్వహిస్తారు. కళా ప్రదర్శన, ఆటల పోటీలకు, ఆహ్లాదానికి నిలయమైన కమ్యూనిటీ సెంటర్ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తమ సత్తా చాటాలని అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అశోక్, సునీల్, విటల్, శ్రీకాంత్, సురేందర్ ప్రధాన కార్యదర్శి పదవికి ఐదు మంది పోటీ పడుతున్నారు. స్పోర్ట్స్ సెక్రటరీకి ముగ్గురు, కల్చరల్ సెక్రటరీకి ముగ్గురు, లిటరరీ సెక్రటరీకి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతుండగా ఐదు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు గాను 12 మంది రంగంలో నిలబడ్డారు. 9 పోస్టులకు గాను 26 మంది పోటీ లో ఉన్నారు. మొత్తం 2460 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ఎంపీపై అత్యాయత్నంలో కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదు

నవతెలంగాణ-తొగుట

ఎంపీపై అత్యాయత్నం చేసిన దుండగునికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం రాత్రి హైదరాబాద్లోని ఎన్నికల ముఖ్య నిర్వహణ అధికారికి వికాస్ రాజుకు మెమోరండం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దుండగుడు దాడి చేయడం అత్యంత బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి తది తరులు ఉన్నారు.

కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించాలని ఏపీఎం విజయ నిర్మల అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు, బుస్సాపూర్, చింతమడక, మాచాపూర్, తోర్నాల, సీతారాం పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సిసి హనుమంత్ రెడ్డి, సీఏలు బాలమణి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

హత్య రాజకీయాలు చేసే నాయకులకు గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-మిరు దొడ్డి

హత్య రాజకీయాలు చేసే నాయకులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి సుకురి లింగంలు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని భయంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మిరుదొడ్డి మండలం కొండాపూర్, అందే గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు, జడ్పీటీసీ లక్ష్మీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, సర్పంచులు కవిత, శంకర్, బాల నరసింహులు, సిద్ధి భారతి భూపతి గౌడ్, వల్లాల సత్యనారాయణ, రాజ మహేందర్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు హైమద్, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు లక్ష మెజార్టీ కాయం

నవ తెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ శాసన సభ ఎన్నికల్లో మూడవ సారీ పోటీ చేస్తున్నందున లక్ష మెజార్టీ తీసుకొస్తామని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మేర సంఘం సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపుకు ఏకగ్రీవ తీర్మానాన్ని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డికి అందించినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం లో అనేక గ్రామాల నుంచి ఇప్పటికే వందలాది ఏకగ్రీవ తీర్మానాలు వచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాల క్రితం గజ్వేల్ నియోజకవర్గం ఏ స్థాయిలో ఉందో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేగా 2014లో పోటీ చేసిన ముందు ఆ తర్వాత అభివృద్ధి పరిశీలించాలని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి అందిందని వివరించాలన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు.

పోలీసుల ఆధ్వర్యంలో కవాతు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంతోపాటు కల్యకుంట, నార్లపూర్ గ్రామాలలో బుధవారం సెంట్రల్ ఫోర్స్ సిఆర్‌పిఎఫ్ బలగాలు, పోలీసుల ఆధ్వర్యంలో కవాతు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో సీఆర్‌పీఎఫ్ సెంట్రల్ ఫోర్స్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, సునీత, కానిస్టేబుల్ కృష్ణ, సెంట్రల్ ఫోర్స్ సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

చెట్లు నరికినందుకు రూ.6 వేలు జరిమానా



నవతెలంగాణ-కౌల్దారం

హరితహారంలో భాగంగా 2020-21వ సంవత్సరంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను ఓ రైతు నరికి వేసినందుకు పంచాయతీ కార్యదర్శి రూ.6 వేల జరిమానా విధించిన సంఘటన పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బిట్ల సత్యనారాయణ రోడ్డు పక్కన ధాన్యం ఆరబెట్టేందుకు రోడ్డు పక్కన ఉన్న 6 చెట్లను నరికేశాడు. విషయం తెలుసుకున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి అరుంధతి రైతును పిలిపించి చట్టపరంగా చెట్లను నరికి వేయడం నేరమన్నారు. అందుకోసం ఆయనకు నోటీసు జారీ చేస్తూ రూ.6 వేల జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకూడదన్నారు.

సీఎం అల్పాహార పథకాన్ని అన్ని పాఠశాలల్లో అమలుచేయాలి



నవతెలంగాణ-మెదక్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం అల్పాహారం పథకాన్ని అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుబాషి సంజీవ్, హన్మకొండ దయాసాగర్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఈఓ రాధాకిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకం మండలంలోని ఒక పాఠశాలకు మాత్రమే పరిమితి చేయడం తగదన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అల్పాహార పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు పథకాన్ని ప్రకటించడం చూస్తుంటే ఓట్ల కోసమే ప్రారంభించినట్టు ఉన్నదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను, పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని గెలిపించుకుందాం



నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఫిషర్ మెన్ అధ్యక్షుడు తలారి మల్లేశం, నర్సింహారెడ్డిలతో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు పథకాలను సద్వినియోగం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రాజిరెడ్డిని గెలిపించాలన్నారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

నవతెలంగాణ-నార్సింగి

పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు రామాయంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది రక్త దానం చేశారు. ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ పిలుపు మేరకు మండలం నుంచి ఇరవై రెండు మంది యువకులు రక్త దానం చేశారు. రక్త దాన శిబిరాన్ని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంలాంటిదని, రక్తదానం వల్ల చాలా ప్రాణాలు కాపాడిన వాళ్లవుతామన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేసిన వారికి అదనపు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి, రామాయంపేట సీఐ లక్ష్మి బాబు, ఎస్ఐ రంజిత్, నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, పోలీసు సిబ్బంది, రక్త దాతలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



దళారుల చేతిలో మోసపోవద్దు

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్







నవతెలంగాణ-కౌడిపల్లి

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలం ముట్రాజ్ పల్లి, రాజిపేట ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 99 ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, మరిన్ని ప్రారంభించే అవకాశం ఉందన్నారు. రైతులు వడ్లలో తాలు, మాస్టర్‌తో పాటు క్యూ సిస్టం ప్రకారం వడ్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్య పడకుండా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి భీమయ్య, డీపీఎం మోహన్, ఏపిఎం సంగమేశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులున్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో బుధవారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని డీసీఓ కార్యాలయ అసిస్టెంట్ రిజిస్టర్ కేవీ పండిట్ జి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేటప్పుడు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కావేరి, సొసైటీ కార్యదర్శి శోభ, సహాయ కార్యదర్శి మైపాల్, అసిస్టెంట్ రమేష్, గ్రామ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో అహ్మద్ నగర్ తండా అక్కమ్మ పల్లి దాంపరంచ గ్రామాల్లో బుధవారం ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీఓ శ్రీనివాస్ అడిషనల్ డీఆర్‌డీఓ భీమయ్య, డీపీఎం మోహన్ వెంకటేశ్వర్లు, ఏపీఎం శంకరయ్యలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కాంటా వేసేటప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పట్టాదారు పాస్ పుస్తకం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయికుమార్ సీసీలు యాదగిరి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు వివో ఏ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటింటికీ భీమా.. కేసీఆర్ భీమా

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

అభివృద్ధిని ఆలోచించి మరోసారి ఆశీర్వదిస్తే అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి సీఎం కేసీఆర్ భీమా పథకాన్ని అమలుచేయనున్నట్లు మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని 1, 2 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలు పద్మాదేవేందర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళు, మహిళల మంగళ హారతులు, బతుకమ్మ ఆటపాటలు, బీఆర్ఎస్ కార్యకర్తల నినాదాలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాశీర్వాదంతో కేసీఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాగానే కేసీఆర్ భీమా పథకం వల్ల రాష్ట్రంలో ఉన్న 93 లక్షల మందికి ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు మొదలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడైన రోహిత్‌ను గెలిపించాలి

ప్రచారంలో మైనంపల్లి శివాని



నవతెలంగాణ-మెదక్

మెదక్ అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజా సేవకుడైన రోహిత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మైనంపల్లి శివాని అభ్యర్థించారు. బుధవారం మెదక్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు, తారకరామానగర్, విద్యుత్ కాలనీ, ఆర్టీసీ కాలనీల్లో మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో శివాని పాల్గొన్నారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. మైనంపల్లి రోహిత్ విజయం కోసం అతడి సోదరి శివాని చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా శివానీ మాట్లాడుతూ మైనంపల్లి కుటుంబం నిరుపేదలకు సేవ చేయడం, ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసానిస్తూ ఒక సభ్యునిగా కలిసిమెలిసి ఉంటున్నట్లు తెలిపారు. అనంతరం రాహుల్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు, మాజీ కౌన్సిలర్లు రాజలింగం, గుండడి శేఖర్, ఐతారం నర్సింలు, గోదల జ్యోతి క్రిష్ణ, బొద్దుల సంతోష్, మంగ మోహన్, మున్నా, పరుశురాం గౌడ్, దయాసాగర్, ఎంఎస్ఎస్ఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దంతాన్‌పల్లి నుంచి బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

పాల్గొన్న మదన్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలు



నవతెలంగాణ-నర్సాపూర్

జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ బుధవారం శివ్వంపేట మండలంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి నిర్వహించిన ఎన్నికల శంఖారావానికి తొలిరోజు మహిళలు, నాయకులు అడుగడుగున మంగళహారతి, డప్పుచప్పుళ్లతో బ్రహ్మరథం పట్టారు. మొదటగా ఎన్నికల దంతాన్ పల్లి గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, గ్రామంలోని మల్లన్న ఆలయంలో పూజలు నిర్వహించారు. గుండ్లపల్లి గ్రామంలో మంగళహారతులతో సాదర స్వాగతం పలికారు. మల్లుపల్లి, దొంతి, మగ్దుంపూర్, శభాష్ పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన మదన్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల ప్రచార సభలలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కారు గుర్తుకే ఓటు వేసి సునీతారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ మదన్ రెడ్డి, తాను నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ బోర్డు చైర్మన్ చైర్మన్ దేవేందర్ రెడ్డి,ఎంపీపీ కల్యాణి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గౌరి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పన్యాల భూపతిరెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్రం అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని జెడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్, మండల ఎన్నికల ఇంచార్జ్ పన్యాల భూపతిరెడ్డి, మాజీ ఫుడ్స్ చైర్మెన్ గంగుమళ్ల ఎల్లక్షన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలంలోని రామాయపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ నిరుపేద ప్రజలను ఆదుకుంటున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మైపాల్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఎంజాల విట్టల్ రెడ్డి, సర్పంచ్ పార్వతి, రైతు బంధు కోఆర్డినేటర్ ఎంజాల సుధాకర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, శివగోని పెంట గౌడ్, నాయకులు పురం రవి ముదిరాజ్, కాలకల్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, మన్నె ధర్మేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బండారి బిక్షపతి, రంగయ్యపల్లి సర్పంచ్ నాగభూషణం, పిఎసిఎస్ డైరెక్టర్ జావిద్ పాషా, అఫ్సర్, ఇర్ఫాన్, ముస్తఫా పాల్గొన్నారు.



అప్పుల బాధతో గిరిజన యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-నార్సింగి



అప్పుల బాధలు తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని చిన్న తాండాలో జరిగింది. నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం చిన్న తాండాకు చెంది న గణేష్‌కు భార్య బుజ్జి ఇద్దరు పిల్లలు మంగ్య, అశ్వినిలు ఉన్నారు. వ్యవసాయ భూమి లేకపోవడం, గణేష్ ఇతర పనులకు పోకుండా తాగుడుకు బానిసగా మారి అప్పుల పాలయ్యా డు. దీనివల్ల భార్య భర్తల మధ్య తరచూ గొడవ లు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో గణేష్ భార్య రెండు నెలల క్రితం గణేష్‌ను వదిలి తన తల్లి వద్దకు వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉన్న గణేష్ అప్పుల బాధ భరించ లేక బుధవార ం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పైతర సర్పంచ్ బీఆర్ఎస్ గూటికి?

నవతెలంగాణ-కౌల్దారం : మండలంలోని పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ సర్పంచ్ వెల్మకన్నె సంతోష ఎల్లేశం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో నేడో, రేపో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గ కేంద్రంలో బలమైన నాయకులు క్యాడర్‌ను బలపరచుకోలేకపోవడం, సమన్వయం లేకపోవడం వల్లనే పార్టీకి నష్టం వాటిల్లుతుందని కొందరు విమర్శిస్తున్నారు.

నవతెలంగాణ

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఉప సర్పంచ్ చింతల ఎల్లయ్య , వార్డు మెంబర్లు ముస్త్యాల పరశురాములు, మేడిచెలిమి ఎల్లవ్వ,తుమ్మల రజిత,తోడెంగల స్వప్న, లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు,వారికి కొమ్మూరి ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి నాయకులు గుల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు అంబటి సుధాకర్,ముస్తాల దామోదర్, మనోహర్ బాబు,బద్దీపడగ రామిరెడ్డి,కడవేరుగు అవినాష్, బస్వరాజు కరుణాకర్, తోడెంగల భాస్కర్, అడెపు రాజు,చల్లా సిద్దారెడ్డి, చల్లా గాళ్ రెడ్డి, పోతుగంటి సిద్ధులు,తుప్పతి నర్సయ్య,బద్దీపడగ లక్ష్మ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో నామినేషన్ పత్రాలకు పూజలు



నవతెలంగాణ-సిద్దిపేట

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, నామినేషన్ పత్రాలను శ్రీవారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నట్లు వైఎస్ఆర్సిపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విరామ సమయంలో స్వామిని దర్శించుకున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి దాఖలు చేయనున్న నామినేషన్ పత్రాలను శ్రీవారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు.

బ్లాంకెట్స్ వితరణ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చీకోటి చంద్రశేఖర్ తన 50 వ జన్మదిన సందర్భంగా దుబ్బాక లోని భవిత సెంటర్ లో చదువుతున్న విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు బ్లాంకెట్స్ వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు.చీకోటి చంద్రశేఖర్ విద్యార్థులకు అనునిత్యం సహాయ కార్యక్రమాలు చేస్తూ పలువురిచే మన్ననలు పొందుతున్నారు.ఈ సందర్భంగా ఆయన్ను భవిత సెంటర్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పల్లె శ్రీనివాస్ గౌడ్,ఐఆర్ పి రమాదేవి, ప్రకాష్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గణేష్, పిఈటి నరేష్, సిఆర్పి టి.నవీన్,నాగరాజు అభినందించారు.

కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-మద్దూరు

ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని గాగిల్లాపూర్, బైరాన్ పల్లి, బెక్కల్, గ్రామాలలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న అసెంబ్లీ ఎన్నికల లలో ప్రజలు ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తీవ్రమైన కేసులు ఉంటాయని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో మద్దూరు,చేర్యాల,కొమురవెల్లి,ఎస్సైలు షేక్ యూనుస్ అహ్మద్ అలీ,భాస్కర్ రెడ్డి,నాగరాజు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు

డాక్టరేట్ పట్టా అందుకున్న ప్రిన్సిపాల్



నవతెలంగాణ-సిద్దిపేట

ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన 83వ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళసై సౌందర రాజన్ , అడోబ్ సీఈవో డాక్టర్ శాంతన్ నారాయన్, ఉపకులపతి ఆచార్య రవీందర్ చేతులమీదుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట ప్రిన్సిపాల్ డాక్టర్ జి జీవన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి సీతారాములు డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీపై దాడికి పాల్పడ్డ నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-దుబ్బాక: ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి లో మెదక్ ఎంపీ,బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితుల్ని కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ దుబ్బాక మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి.మక్బూల్ హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ,రాజకీయంగా ఎదుర్కోలేక ఎంపీ ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు.దాడికి బాధ్యులైన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

సీఎం కేసీఆర్‌ను ఢీ కొడతామంటున్న అభ్యర్థులు







నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ నుంచి మూడోసారి పోటీ చేస్తుండడంతో ఆయనను ఢీ కొడతామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి, బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు తిరిగి నన్ను గెలిపిస్తాయని తనకు బలమైన క్యాడర్ ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు గజ్వేల్ లో పోటీ లేదని మంత్రి హరీష్ రావు చెప్పుకొస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఒకసారి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రచారం పూర్తి చేసినప్పటికీ టికెట్ల కుంపటితో నెల రోజులుగా వాయిదా వేసుకుని టికెట్ సాధించారు. టికెట్ వచ్చిన తర్వాత మండలాల వారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సోదరులు కొండల్ రెడ్డి అన్ని సమావేశంలో పాల్గొంటూ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఈసారి ఓడిస్తానని నర్సారెడ్డి సవాల్ చేస్తున్నారు. ఆయన గజ్వేల్ ఎమ్మెల్యే గా 2009లో పోటీ చేసే విజయం సాధించారు. 2014 ఎమ్మెల్యేగా రెండోసారి పోటీ చేసి కేసీఆర్ చేతిలో ఓటమి పాలయ్యారు. 2018లో కాంగ్రెస్ పార్టీలో ప్రతాప్ రెడ్డి చేరడంతో నర్సారెడ్డి టికెట్ దక్కలేదు. ప్రస్తుతం 2023 ఎన్నికల్లో నరసారెడ్డి తిరిగి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నారు. కెసిఆర్ నాకు పోటీ కాదని కార్యకర్తల సమావేశంలో సవాల్ చేస్తున్నారు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఒకే గూటి పక్షులని విమర్శిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఓటు బ్యాంకు సుమారు 35 వేల వరకు ఉంటుందని ఆయన అంచన వేస్తున్నారు. మరో లక్ష ఓట్లు సాధించేందుకు నర్సారెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి గజ్వేల్ నియోజకవర్గంలో గట్టి పట్టు ఉందని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ పై కాకుండా స్థానిక నేతలపై కొందరు అసంతృప్తిగా ఉన్నారని చెప్పాలి. వారందరిని అభ్యర్థి నర్సారెడ్డి పార్టీకి పని చేయాలని ప్రాదేపడుతున్నారు. సీఎం కేసీఆర్ పై పోటీ చేయడం తో మీరందరూ కలిసి రావాలని పార్టీకి దూరంగా ఉన్న నాయకులను కోరుతున్నారు.

అసంతృప్తులపై ఆశలు

బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ఇప్పటివరకు ఏడు సార్లు పోటీచేసి ఎనిమిదో సారి తొలిసారిగా గజ్వేల్ అసెంబ్లీ పరిధిలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీకి దిగుతున్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న అసంతృప్తిని తన వైపు తిప్పుకొని గజ్వేల్ రంగంలో ఉన్నారు. గజ్వేల్ లో మాత్రం బిజెపి నియోజకవర్గంలో అత్యంత బలహీనంగా ఉంది. కేవలం ఈటెల రాజేందర్ బలమైన అభ్యర్థిని చెప్పుకోవడం తప్ప బిసి ఓట్లు ఉంటాయని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పై స్థానిక ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఈటెల భావిస్తున్నారు. గజ్వేల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఓడించాలని ఇక్కడి నుండి రంగంలో ఉన్నట్లు ఇటీవల గజ్వేల్ లో నిర్వహించిన బిజెపి శంఖారావ కార్యక్రమంలో ఆయన ప్రకటించారు. గజ్వేల్లో కేసీఆర్ను ముప్పు తిప్పలు పెడతానని చివరకు నేనే విజయం సాధించడంతో పాటు గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతంగా ఉందని ఈటెల పైకి చెప్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు గాలం వేస్తున్నారు. హుజురాబాద్ తోపాటు గజ్వేల్ లో సీఎం మీద పోటీ చేస్తున్నట్లు రెండు చోట్ల విజయం సాధిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. కెసిఆర్ ను ఢీకొట్టేది నేనే అంటూ రాజేందర్ గళం వినిపించారు. గజ్వే అసెంబ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేగామూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్నారు. నాకు నేనే సాటి అని చెప్పుకొస్తున్నారు. సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ నుండి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డిని, బిజెపి నుండి ఈటల రాజేందర్ రంగంలో దించారు. ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేసీఆర్ రెండుసార్లు విజయం సాధించి మూడోసారి కూడా గజ్వేల్ నుంచి గెలిచి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నం చేస్తున్నారు. 2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుతం ఎన్నికల్లో మరోసారి గజ్వేల్ నుంచే పోటీ చేస్తున్నానని తొలి జాబితాలోనే తన పేరును తానే ప్రకటించుకున్నారు. గజ్వేల్ ప్రాంతంలో రాజకీయంగా వ్యాపారంగా ఈటలకు పరిచయాలు ఉన్నాయని చెప్పాలి.

ఓటమి లేని నేత కేసీఆర్

1983 నుంచి 2004 వరకు కేసీఆర్ సిద్దిపేట అసెంబ్లీ నుండి పోటీ చేశారు. 1985 తెలుగుదేశం పార్టీ నుండి 2004 వరకు సిద్దిపేట అసెంబ్లీ నుండి వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో సెంటిమెంటు అసెంబ్లీ స్థానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేయాలని కోరడంతో గజ్వేల్ బరిలో తొలిసారిగా 2014లో గెలుపొందారు. 2018 ఎన్నికల్లో కూడా రెండోసారి గజ్వేల్ పరిధిలోని ఉండి విజయం సాధించారు. ముచ్చటగా మూడోసారి రంగంలో దిగిన ఆయన సత్తా చాటాలని చూస్తున్నారు. సిద్దిపేటలో ఆరుసార్లు, గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి రెండుసార్లు, మహబూబ్నగర్, కరీంనగర్, మెదక్ పార్లమెంట్ స్థానాలు నుండి పోటీ చేసి విజయం సాధించారు. 2014లో మెదక్ ఎంపీగా గజ్వేల్ అసెంబ్లీ పోటీ చేశారు. ఎంపీకి రాజీనామా చేయడంతో కొత్త ప్రభాకర్ రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు.

మంత్రి హరీశ్‌రావుకే మా ఓట్లు



నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా ఓట్లన్నీ గంప గుత్తగా మంత్రి తన్నీరు హరీష్ రావు వేస్తామని కుల సంఘం నాయకులు పేర్కొన్నారు. మా మద్దతు హరీష్ రావుకే అంటూ నంగునూరు మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామ ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానాన్ని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డిలకు బుధవారం రోజున అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గోవిందారం రవి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తుమ్మకోలు మహేందర్ రెడ్డి, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు అప్పీస వెంకటయ్య ముదిరాజ్, కుల సంఘం నాయకులు అప్పీస బాబు ముదిరాజ్, రాజయ్య ముదిరాజ్, బాల్ నర్సు ముదిరాజ్, మోటం రాజు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, బాలవద్దీ ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్, కిష్టయ్య ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, కుల సంఘం మహిళలు పద్మ, కలవ్వ, సారవ్వ, కనకవ్వ, కమలవ్వ, యువ నాయకులు వెంకటేష్, నవీన్, కిషన్, రజినీకాంత్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు రమాకాంత్ రెడ్డి, సిల్వేరి కృష్ణ, జగ్గని బాబు, నాగరాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

గులాబీకి ముకుమ్మడి రాజీనామా



నవతెలంగాణ-చిలిపిచేడ్ : చిలిపిచేడ్ మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో గులాబీ పార్టీకి నాయకులు గుడ్‌బై చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కొందరు నాయకులతో పడకపోవడం.. నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డికి టికెట్ రాకపోవడంతో మనస్థాపానికి గురైనట్లు ఫైజాబాద్ సీనియర్ నాయకులు తెలిపారు. ఫైజాబాద్ గ్రామంలో గులాబీ పార్టీకి ముకుమ్మడిగా రాజీనామా చేసి గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి చిలిపిచేడు మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డి, చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వ ర్యంలో ఫైజాబా ద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు విట్టల్, డిసిసిబి మాజీ డైరెక్టర్ శేఖర్, బుచ్చిరెడ్డి మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి మండల మాజీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టేకుల రామ్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేశం నాగేష్ ఉన్నారు.

కాకతీయలో పింక్ కలర్‌డే



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో పింక్ కలర్‌డే సెలబ్రేషన్స్ బుదవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రకృతిలోని రంగుల గొప్పతనాన్ని, వాటి ప్రాముఖ్యతను, చిన్ననాటి నుండి విద్యార్థులకు తెలిపినట్లైతే వారు ప్రకృతిని రక్షించే విధంగా, బాధ్యతగా మెలుగుతారన్నారు. రంగులలో పింకు కలర్ శుభ సూచకంగా వాడతారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సౌకర్యార్థమే కొనుగోలు కేంద్రాలు



నవతెలంగాణ-నంగునూరు: రైతుల సౌకర్యార్థమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీఎం ఆంజనేయులు, ఏవో గీత తెలిపారు. బుధవారం నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్, ముండ్రాయి, పాలమాకుల, గట్ల మల్యాల,ఖాతా, గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల బారిన బారిన పడకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ,,లు 2203, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ, లు 2183 ఇవ్వడం జరుగుతుందన్నా రు. ఇట్టి అవకా శాన్ని రైతులం దరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్, లింగం, శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, మల్లేశం, ఆయా గ్రామాల వివోఏలు, కమిటీ మెంబర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటు వేయండి



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని, కెసిఆర్‌తోనే న్యాయం జరుగుతుందని, మండల ప్రజలకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులుగా అనుదినం అండగా నిలబడుతున్నామని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గణేష్ పల్లి లోని బాట లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కెసిఆర్ అత్యధిక మెజార్టీతో గెలవాలని మెదక్ ఎంపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు చేశారు. గణేష్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని గణేష్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు ఎంపీటీసీ గోలి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, సర్పంచుల పుర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, నాచారం మాజీ చైర్మన్ హరి పంతులు, సర్పంచులు భాస్కర్, నర్సింలు, భాగ్య బిక్షపతి, లక్ష్మీ రాములు గౌడ్, మంజుల నర్సింలు, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్ నర్సయ్య,ఆయా శాఖల డైరెక్టర్లు రాందాస్ గౌడ్,ప్రవీణ్ చారి, సంతోష్ రెడ్డి,రాములు గౌడ్, పత్తి బాబు, ఆయా గ్రామాల ఉపసర్పంచులు స్వామి, మహేష్, కనకయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు అజయ్ రెడ్డి,మల్లేశం, అంజిరెడ్డి, మహేష్, ఆయా గ్రామాల రైతుబంధు సమితి అధ్యక్షులు జాలని బాల నరసయ్య, బీఆర్ ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, పాములపర్తి కరుణాకర్, నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సాయిని మహేష్,నాగిరెడ్డి, స్వామి, శ్రీకాంత్, శ్రీను,మధుసూదన్, రామ్ రెడ్డి, నర్సింలు, ఐలయ్య, ప్రవీణ్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దు

- చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

మూఢనమ్మకాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మద్దూరు మండలంలోని ధర్మారం, శివారు లక్కపల్లి గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని నమ్మి మోసపోవద్దన ఆయన తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులకు ఎవరికైనా తమ ఏటీఎం కార్డు నెంబరు చెప్పవద్దని ఆయన కోరారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ ప్రతి ఒక్కరు తీసుకోవాలని వాహనాలకు సంబంధించిన ప్రతి ధృవపత్రాలు ఉండాలని ఆయన కోరారు.గ్రామాలలో బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రజలు ఐక్యంగా ఉండి అరికట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ,ఏఎస్ఐ విజయ్ కుమార్,ఉప సర్పంచ్ జయకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆపద సమయంలో అపహాస్యమా !

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

చావు బతుకుల్లో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కొట్టుమిట్టా డుతుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పుట్టిన గడ్డ రుణం తీర్చుకొనేందుకు ఎంపీ పదవిని సైతం త్యాగం చేసి,ఎమ్మెల్యే గా బరిలో ఉన్న ప్రభాకర్ రెడ్డికి ప్రజ ల నుండి వస్తున్న ప్రజాదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నారన్నారని మండి పడ్డారు.తెలం గాణ సాధించి,9 ఏళ్లలో దేశంలోనే అభివృద్ధి,సంక్షేమంలో సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిపాడన్నారు. ప్రజా క్షేత్రంలో గెలిచే దమ్ము లేకనే ఇలాంటి కుట్రలు చేసి అంతమొందించే కుటిల ప్రయత్నాలు చేస్తు న్నారన్నారు.భగవంతుని, దుబ్బాక ప్రజల ఆశీస్సు లతో కోన ఊపిరి వరకు వెళ్లి ప్రాణాలతో బయట పడటం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ కంది రాం రెడ్డి,కో అప్షన్ సభ్యులు ఎండి కలిమొద్దీన్,మండల పార్టీ మాజీ అధ్యక్షులు సిలివేరి మల్లారెడ్డి,కుంబాల శ్రీనివాస్,బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మాదాసు అరుణ్,ఏఎంసి మాజీ చైర్మన్ బక్క కనకయ్య,నాయకులు ఐల్లయ్య,నర్సింలు,వెంకట్ రెడ్డి,యాటేల్లి గణేష్ తదితరులు ఉన్నారు.

సర్పంచ్ ప్రసాద్ వివాహానికి హాజరు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ యాదవ్ వివాహం బుధవారం తూంకుంటలోని మెగ్గళ్ళ రామకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివహ వేడుకలకు గొర్లకాపర్ల సంఘం రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ దూది మెట్ల బాలరాజు, గొర్లకాపర్ల ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి,ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మామిడ్ల అయిలయ్య యాదవ్,ప్రదాన కార్యదర్శి పత్తి వెంకటేష్ యాదవ్, మర్కుక్ యాదవ మహా సభ మండలాధ్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్,ములుగు మండల యాదవ మహాసభ ఉపాధ్యాక్షులు మారబోయిన బాబు యాదవ్,బీఆర్ఎస్ నాయకులు సుర్వీ వెంకట్ గౌడ్,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, సర్పంచుల పోరం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, నాచారం మాజీ చైర్మన్ హరి పంతులు, సర్పంచులు భాస్కర్, నర్సింలు, భాగ్య బిక్షపతి, లక్ష్మీ రాములు గౌడ్, మంజుల నర్సింలు, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్ నర్సయ్య,ఆయా శాఖల డైరెక్టర్లు రాందాస్ గౌడ్,ప్రవీణ్ చారి, సంతోష్ రెడ్డి,రాములు గౌడ్, పత్తి బాబు, ఆయా గ్రామాల ఉపసర్పంచులు,తదితరులున్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం తథ్యం



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం తథ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పురపాలక కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో కౌన్సిలర్లు నిమ్మ రజిత,ఆస సులోచన, దేవుని లలిత, లొంక రాజవ్వ లతో కలిసి పలు బ్లాకుల్లో ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్ని వివరించారు.కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ హార్డ్ వర్కర్ పండు,మహిళా నాయకులు వీణా పరశు రాములు, కొట్టే ఇందిరా, లలిత పాల్గొన్నారు.

హత్య రాజకీయాలను వ్యతిరేకించిన సిద్దిపేట జిల్లా ట్రస్మ సభ్యులు



నవతెలంగాణ-తొగుట

ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్య ప్రయత్నాన్ని సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి ఖండించారు. బుధవారం కొత్త ప్రభాకర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హత్య ప్రయ త్నానికి సహకరించిన వారు ఎంతటి వారైనా వారి కి శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కోశాధికారి రాజు, ఈసీ మెంబర్ అశోక్ యాదవ్,మిరుదొడ్డి మండల అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీజేపి ఒక్కటే

- త్వరలో ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయం
- కాంగ్రెస్కు బ్రహ్మరథం పడుతున్న నియోజకవర్గ ప్రజలు
- మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-పుల్‌కల్

బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటేనని, వారిని నమ్మి ఏ ఒక్కరూ మోసపోవద్దని మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ ఆదరణ చూడలేక బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాను డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడు చేసిన పనులు ఎప్పటికీ గుర్తుండి పోయేలా ఉన్నాయన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులే కాకుండా ఇప్పుడు తో వం పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలే తమను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పీకల్లోతులో కూరుకుపోయిందన్నారు. దాన్ని రక్షించడం ఎవరివల్లా సాధ్యం కాదన్నారు. గత పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడడమే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్‌ను రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ప్రజలు డబ్బు మద్యానికి లోను కాకుండా ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన కూతురు త్రిష దామోదర్ చౌ టాకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలంతా బీఆర్ఎస్ వైపే

- భారీ మెజారిటీతో ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు ఖాయం
- ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, దీంతో ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని, ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ అని తెలిపారు. మండలంలో ఏ గ్రామంలో ప్రచారం చేసిన ప్రజలంతా ఒకే నినాదంతో ఉన్నారని కేవలం కారు గుర్తుకే ఓటేస్తామని హామీలు ఇస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వారి వారి గ్రామాల వద్దనే యూరియా ను అందిస్తున్నట్టు అలాగే రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్తు లాంటి పథకాలతో రైతులంతా ఆనందంగా ఉన్నారన్నారు. వృద్ధులకు అందిస్తున్న ఆసరా పెన్షన్లతో ముఖ్యమంత్రి కేసీఆర్ న తన పెద్ద కొడుకుగా భావిస్తూ కెసిఆర్ కే ఓట్లు వేస్తామని ప్రతి ఒక్కరు తెలుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి ఉప సర్పంచ్ మన్నె ధర్మేందర్ ,వెంకటేష్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో వృద్ధుడి మృతి



నవతెలంగాణ-మద్దూరు

పాముకాటుతో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మర్మముల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన చేట్యూరి చంద్రయ్య(55) రోజుమాదిరిగానే వ్యవసాయ బావి దగ్గరకు వెళ్లి పనులు చేస్తుండగా అతన్ని పాము కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె, ఉన్నారు.

క్రమ శిక్షణకు మారు పేరు సురభి దయాకర్ రావు

సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటరమణ



నవతెలంగాణ-గజ్వేల్

ఉన్నత ఆశయాలతో విద్యా సంస్థలు స్థాపించి విద్యార్థులకు మంచి నడవడికతో వారి భవిష్యత్తును తీర్చిదిద్ది క్రమశిక్షణకు మారు పేరుగా సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సురభి దయాకర్‌రావు నిలిచారని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటరమణ కొనియాడారు. బుధవారం సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ సురభి దయాకర్ రావు జన్మదినం పురస్కరించుకొని కళాశాల సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆదేశాల మేరకు ఎస్ఆర్ ఫార్మసీ కళాశాలలో దయాకర్ రావు జన్మదిన వేడుకలను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యా సంస్థలు స్థాపించి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ శేష ఫణీంద్ర, డాక్టర్ రంగు నిర్మల, చెరుకు నరేష్ రెడ్డి, సౌమ్య, సౌందర్య, ఈశ్వర్, బి.అరుణ, స్వాతి, పూజిత, కృష్ణ, కే.అరుణ, ప్రవీణ్, కరుణాకర్ పి.వి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగే విధంగా ప్రజల సహకరించాలని సీఐ మున్నూరు కృష్ణ కోరారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం బుధవారం పోతారం, చికోడ్, గంభీర్ పూర్ గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మున్నూరు కృష్ణ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో కవాతు నిర్వహించామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100,100 కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ గంగరాజు, కేంద్ర బలగాల అధికారులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు

అవకాశం ఇస్తే బహుజనుల అభివృద్ధికి కృషి చేస్తా



నవతెలంగాణ-రాయపోల్

దళిత బహుజన మైనారిటీ వర్గాల ప్రజలందరూ చైతన్యవంతం కావాలని ధర్మ సమాజ్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వెంకట ప్రసన్న అన్నారు. బుధవారం మండలంలోని మంతూర్, అనాజి పూర్, లింగారెడ్డి పల్లి, కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాధికారమే లక్ష్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఒకటవ్వాలన్నారు. తనకు దుబ్బాక టికెట్ కేటాయించిన డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, ప్రశాంత్, గూని నందు పాల్గొన్నారు.

దాడి చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కోహెడ

కాంగ్రెస్ పార్టీ హింస రాజకీయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కన్వీనర్ తడకల రాజిరెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని హత్య చేసేందుకు దాడి చేయించిన కాంగ్రెస్ పార్టీ హింస రాజకీయలపై తగిన చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మాజీ ఎంపీపీ తిప్పారాపు శ్రీకాంత్, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ రాజేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు రహీం, ఆవుల మహేందర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జహంగీర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన జహంగీర్ మిరుదొడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం, ఉపాధ్యక్షుడు హర్షద్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లుపల్లి గ్రామ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, అల్వాల గ్రామ అధ్యక్షులు నిరుటి రాజు, చెప్యాల గ్రామ అధ్యక్షుడు కన్నారెడ్డి, అందె ఎల్లం జనరల్ సెక్రెటరీ, అందె గ్రామ అధ్యక్షుడు గణేష్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మానసిక శక్తికి యోగ అద్భుత సాధనం

● **అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

నవతెలంగాణ-సిద్దిపేట

మానసిక, శారీరక, ఆధ్యాత్మిక శక్తులను వెలికి తీయడానికి యోగ అద్భుత సాధనమని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం టీటీసీ భవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల ముగింపు ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనలోని జంతు తత్వాలను అధిగమించి , మనిషిగా వికసించడానికి యోగ తోడ్పడుతుందని చెప్పారు. ఏ పని చేసిన 100 శాతం ఏకాగ్రతతో చేయాలని సూచించారు. నిరంతర సాధనతో లక్ష్యాలను ఛేదించడం సులభం అవుతుందని తెలిపారు. బాల్యం నుంచే యోగ విద్యను అభ్యసించాలని చెప్పారు. సిద్దిపేట జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో, ఏకాగ్రతతో లక్ష్యాలను సాధించుకోవడం సులభమని చెప్పారు. సిద్దిపేట జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పాత పది జిల్లా ల నుంచి యోగ క్రీడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలోని విజేతలను జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీల రాష్ట్ర పరిశీలకులు కమలాకర్, ఇమ్రాన్, టెక్నికల్ ఆఫీసర్ రవీందర్, డివైఎస్ఓ అధికారి నాగేందర్, తెలంగాణ రాష్ట్ర యోగ అధ్యయన



పరిషత్ సభ్యులు తోట సతీష్, శిక్షకురాలు సంధ్య, సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, కార్యక్రమ నిర్వాహకులు వెంకటస్వామి, లక్ష్మణరావు, ఆస లక్ష్మణ్, ఉప్పలయ్య, భాస్కర్ రెడ్డి, శుభకర్ రెడ్డి, రాజ్ కుమార్, సుజాత, సౌందర్య, సువర్ణలత, మాలతి, రజిత, శ్రీనివాసులు, వెంకట నరసయ్య, ఏరువ అశోక్, రాంనర్సయ్య, నవీన్, మురళీ, బాబు, రాజమోహన్ గౌడ్, రఫత్ , పి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అదనపు పరిపాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరిధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని అదనపు పరిపాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ యందు నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు పరిపాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఓ జయదేవ్, డీఎస్ఓ తనుజ,అదనపు డీఆర్డీఓ రవీందర్,డీపీఎం కరుణాకర్ తో కలిసి సందర్శించారు. ఏపీఎం



నర్సయ్య, ఐకేపీ సిబ్బంది హజరయ్యారు.

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీసీ శ్రీనివాస్, అధ్యక్షురాలు కొమ్మిడి శారదలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన వరిధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. అలాగే దళారీల చేతిలో పడి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో సీఏ పద్మ, వరలక్ష్మి, సరోజన, కనకలక్ష్మి, సునీత, హమాలీ సంఘం అధ్యక్షుడు గుడిపెల్లి వేణుగోపాల్, హమాలీ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రజా సంక్షేమం

● **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి**



నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందితేనే ప్రజల సంక్షేమం అభివృద్ధి సాధ్యమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనాజిపూర్ గ్రామానికి చెందిన 25 మంది, రాయపోల్‌కు చెందిన 30 మంది యువకులు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, అది గ్రహించిన యువత కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, యువజన విభాగం నాయకులు దయాకర్, దుర్గాప్రసాద్ నాయకులు కిష్టారెడ్డి, వెంకట్ రెడ్డి, మన్నె కృష్ణ, బాలకృష్ణ, విగ్నేష్, ఇదేశ్, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసే కార్యాలయాల వద్ద 144 సెక్షన్

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ వేసే 4 కార్యాలయాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత బుధవారం తెలిపారు. జిల్లాలో నామినేషన్ కార్యాలయాలైన సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం, గజ్వేల్ ఐఓసీ బిల్డింగ్, దుబ్బాక ఐఓసీ బిల్డింగ్, హుస్నాబాద్ ఐఓసీ బిల్డింగ్‌ల వద్ద రేపటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నామినేషన్ కార్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు గుమిగూడవద్దని, నామినేషన్ వేసే అభ్యర్థి వెంబడి నలుగురు మాత్రమే లోనికి వెళ్లవచ్చని అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు. నామినేషన్ కార్యాలయం వద్ద సంబంధిత ఏసీపీల ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

అక్కన్నపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం, కపూర్ నాయక్ తండా, తుక్కి తండా, పూసలతండా, పోతారం(జె), తురకవాణికుంట, ధర్మారం, మసిరెడ్డి తండా, మల్చెరు తండా, రేగొండ, గోవర్ధనగిరి, బోడిగపల్లి గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సుస్థిరతకు చిరునామా అని అన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-అక్కన్నపేట

బీజేపీ సీనియర్ నాయకులు గుగులోతు రాజు నాయక్, బీజేపీ మండల కార్యదర్శి బొక్కం గణేష్, రాజు నాయక్ లు బుధవారం కాంగ్రెస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేసిందేమీ లేదన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాజు, శంకర్, శ్రీనివాస్, మహేష్, రమేష్, ఫుల్ సింగ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంతో పాటు గూడెం, వీరాపూర్ గ్రామాల నుంచి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి బుధవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయా పార్టీల శ్రేణులకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించినట్టు రత్నాకర్ రెడ్డి తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు శానగొండ శ్రవణ్, మాజీ ఎఎంసీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, నాయకులు రొడ్డ మల్లేశం, బోనగం రాజేశం, మానాల రవి, మిట్టపల్లి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం, పెరుకబండ గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీ శ్రేణులు భారీగా చేరినట్టు బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జీ ఎల శేఖర్ బాబు బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా పార్టీల శ్రేణులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించినట్టు శేఖర్ బాబు తెలిపారు. మండల, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధి కోసం కొట్లాడుతా



నవతెలంగాణ-దుబ్బాక : దుబ్బాక అభివృద్ధి కోసం తన శాయ శక్తులా కొట్లాడుతానని వచ్చే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు కోరారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం కూడలి నుంచి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వ్యాపారస్తులు, గృహిణులను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం దుంపలపల్లి వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.



రిజెక్టెడ్ నాయకుడిని గెలిపిద్దామా?

నవతెలంగాణ-ఝరాసంగం

వికారాబాద్ జిల్లాలో అక్కడి ప్రజలు రిజెక్టెడ్ చేసిన కాంగ్రెస్ నాయకుడిని.. ఇక్కడ మనం గెలిపిద్దామా? లేక నిత్యం ప్రజల్లో ఉండి మీకు సేవ చేసే మాణిక్ రావును గెలిపిద్దామా? అని జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు ఓటర్లను ఉద్దేశించి అన్నారు. మండల పరిధిలోని అనంతసాగర్, బీలే మామిడి, చిల్కేపల్లి, గినియార్పల్లి, ఈదులపల్లి, దేవరం పల్లి, మేదపల్లి, జీర్లపల్లి, ఇస్లాంపూర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏ గ్రామాలను పట్టించుకోలేదని, తామా అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామ న్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం, జాగృతి మహిళా నాయకురాలు రజిని ప్రియ, నాయకులు సంతోష్ పాటిల్, హఫీజ్, ఎజాస్ బాబా, గోపాలక్రిష్ణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

పలువురికి గాయాలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన నిలిపిన ఓ లారీని.. ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటన ఖేడ్ డీఎస్పీ కార్యాలయం ఎదుట బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ డీఎస్పీ కార్యాలయ ఎదుట నిబంధనలకు విరుద్ధంగా ఓ లారీని నిలిపారు. అయితే అటుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. ముందుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, కండక్టర్‌తోపాటు నలుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. పోలీసులు హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యం వహించిన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై విద్యా చరణ్ రెడ్డి తెలిపారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టడానికి చర్యలు చేపట్టినట్టు ఎన్నికల అధికారి, ఆర్డీఓ వెంకటేష్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజలు నిర్భయంగా వచ్చి ఓటు వేసేలా అధికారులు, సిబ్బంది చైతన్యం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. పురుషులు 1,15,629, మహిళలు 1, 13, 672, ట్రాన్స్ జెండర్లు 8 మంది మొత్తం 2,29,309 ఉన్నారన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రతీ మండలానికి ఒక పోలీస్ స్టేషన్, నియోజకవర్గానికి మహిళా పోలీస్ స్టేషన్ ప్రజలకు అందుబాటులో ఉన్నదన్నారు. ఓటర్లు విజిల్ యాప్ తమకు ఫిర్యాదు చేయొచ్చన్నారు. కాగా నియోజకవర్గంలో 66 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకంగా ఉన్నట్టు గుర్తించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు ఏర్పాటుకు గ్రామ పంచాయతీ సెక్రెటరీకి అధికారాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవదాస్ పాల్గొన్నారు.

ఎంపీపై దాడి హేయనీయం

- హత్యా రాజకీయాలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-రామచంద్రాపురం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి హేయనీయం అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. దాడిని ఖండిస్తూ రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు అడిగే హక్కు అందరికీ ఉందని.. కానీ ఓటమి భయంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దాడులకు పాల్పడుతుండడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రేవంత్ రెడ్డి కోడి కత్తి డ్రామా అంటూ ఎంపీపై జరిగిన దాడిని చులకనగా మాట్లాడడం తగదన్నారు. 1991లో మర్రి చెన్నారెడ్డిని దించడానికి 4వందల మందిని బలితీసుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది దుయ్యబట్టారు. దాడులు చేయడం, హింసకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటన్నారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ఎక్కడా కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగనివ్వలేదన్నారు. అలాగే పటాన్చెరువు నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు ఎం చేయనున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో పటాన్చెరువు అభివృద్ధి చెందిందన్నారు. పటాన్చెరువు నియోజకవర్గానికి నవరత్నాల పేరిట మానిఫెస్టో విడుదల చేశామని.. దాన్ని ప్రజలు గ్రహించి రాబోయే ఎన్నికల్లో సరైన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐలేష్, సత్యానారాయణ, నాయకులు మెరాజ్ ఖాన్, కృష్ణ కాంత్, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



నవతెలంగాణ-కంగ్టి

నియోజకవర్గంలో సంక్షేమ పథకాలతో పాటు.. జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని రాంతీర్థ్, తర్కవడ్డం, కంగ్టి, బిమ్రా, దేగులవాడి గ్రామాల్లో మండల నాయకులతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల క్రితం కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణలో 60 ఏండ్లలో చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. ప్రతీ గ్రామాల్లో సీసీరోడ్లు, బీటీరోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, శ్మశానవాటికలు ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కంగ్టి మండల ముఖచిత్రం మారిందన్నారు. కాబట్టి అభివృద్ధి మరింతగా చేయడానికి మరోసారి ఆశీర్వదించాలన్నారు.

అనంతరం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేయించి.. కాంగ్రెస్ పార్టీ హింస రాజకీయాలు పాల్పడుతున్నదని.. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ జాబేర్ కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంట ఎంపీపీ సంగీత వెంకటరెడ్డి, జడ్పిటిసి కోట లలితాంజనేయులు, మండల అధ్యక్షుడు గంగారాం, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ముబారక్పూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి క్యాంప్ కార్యాలయంలో చింతా ప్రభాకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వెంకట్ శ్రీరామ్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు తాము జగ్గారెడ్డి పక్షాన ఉండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోలేకపోయామన్నారు. కానీ చింతా ప్రభాకర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి.. సీసీరోడ్లు, మురికి కాలువలు లాంటి ఎన్నో కార్యక్రమాలను పలు గ్రామాల్లో చేపట్టారన్నారు. కాబట్టి ఆయన పక్షాన నిలబడుతున్నా మని.. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను గెలిపించుకుంటా మన్నారు. అనంతరం చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, గ్రామ వార్డు సభ్యులు వీరారెడ్డి, నాయకులు నర్సింలు, వెల్దూరు గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మండల ఎస్సీ సెల అధ్యక్షులు బేగరి సుధాకర్, గ్రామ మహిళలు సుజాత, అమృతమ్మ అమ్మమ్మ, బలమని, వెంకట్, తదితర నాయకులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్‌పూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెండో వార్డుకు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ చైర్మెన్ టీపీఆర్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు సాగాలంటే ప్రతీ ఒక్కరూ బీఆర్ ఎస్‌కు మద్దతు పలకాలని కోరారు. నూతనంగా ఏర్పడిన అమీన్పూర్ మున్సి పల్ పరిధిలో 150 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్ట డంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు అందించామన్నారు. కాబట్టి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే జీఎంఆర్ హ్యాట్రిక్ విజయాన్ని సాధించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, సాధువు మల్లేష్, సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గోపాల్, చంద్రశేఖర్, మృకం మల్లేష్, సత్యనారా యణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం..

నవతెలంగాణ-న్యాల్‌కల్



కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమం అందుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని చాల్కీలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అంతకుముందు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న 6 గ్యారెంటీ పథకాలతో ప్రజలందరికీ లబ్ది చేకూరుతుందన్నారు. సింగూర్ బ్యాక్ వాటర్‌తో నష్టపోయిన రైతులను అధికారంలోకి రాగానే ఆదుకుంటామన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ చేయి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, రాములు సేటు, సిద్ది లింగయ్యా స్వామి, జనార్దన్ రెడ్డి, చాల్కీ రాజేష్, షకీల్, రాజప్ప పటేల్ తదితరులున్నారు.

సిద్ది వినాయక ఆలయంలో సంకట హర చతుర్థి



నవతెలంగాణ-న్యాల్‌కల్

జిల్లాలోనే ప్రసిద్దిగాంచిన రేజింతల్ స్వయంభూ సిద్దివినాయక ఆలయంలో బుధవారం సంకట హర చతుర్థిని నిర్వహించారు. ప్రతీనెలా పౌర్ణమి తర్వాత ఈ ఆలయంలో సంకటహర చతుర్థిని నిర్వహిస్తారు. వివిధ మండలాలతో పాటు పట్టణాలు, గ్రామాల నుంచి సందర్శకులు పెద్దసంఖ్యలో ఆలయానికి వచ్చి.. మొక్కులు చెల్లించుకున్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జిన్నారం, మంగంపేట్, ఉట్ల, అండూర్ గ్రామాల్లో జెడ్పీ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, వెంకటేశం గౌడ్ గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, గూడెం మధుసూదన్ రెడ్డి సతీమణి కల్పన, యువ నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి,గూడెం సంతోష్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల బృందంగా బుధవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. మరోమారు మహిపాల్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం సర్పంచ్ అంతిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉట్ల సర్పంచ్ ఆంజనేయులు, అండూరు సర్పంచ్ ఖదీర్ మాజీ ఎంపీటీసీ



శ్రీనివాస్ రెడ్డి కాజిపల్లి మాజీ సర్పంచి గద్దె నరసింహ, నాయకులు రాష్ట్ర న మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : 18వ వార్డులో బీఆర్ఎస్ సదాశివపేట టౌన్ యూత్ ప్రెసిడెంట్ బిట్ల ప్రేమ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంత వరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రేమ్



మాట్లాడుతూ.. ప్రస్తుత ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత ఐదేండ్ల నుంచి ప్రజలను పట్టించుకోకుండా.. ఇప్పుడొచ్చి ఓట్లు అడుగుతున్నాడ న్నారు. కానీ చింతా ప్రభాకర్ మాత్రం తన ఆరోగ్యం బాగా లేకపోయినప్పటికీ.. నిత్యం ప్రజా సేవలోఉన్నాడన్నారు. కాబట్టి కారు గుర్తుకు ఓటేసి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, తాహెర్, గున్నాల నర్సింగరావు, ప్రవీణ్, భరత్, మజర్, రమేష్, షారుక్, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



'మా డబ్బులతో.. మాకే గొర్రెల యూనిట్ల పంపిణా?'

నవతెలంగాణ-కొండాపూర్

తాము డీడీల రూపంలో చెల్లించిన డబ్బులతో మాత్రమే కొందరికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేసి.. మిగిలిన వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బడంపేట మల్లేశం, ఉపాధ్యక్షులు మహేందర్ తాలూకా అధ్యక్షులు కొమురయ్యలు ఆరోపించారు. బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రెండో విడత గొర్రెల పంపిణీకి డీడీలు చెల్లించాలని గత జులైలో ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అయితే రాష్ట్రంలో 3 లక్షల65 వేలు రెండో విడత యూనిట్లు ఉండగా.. సుమారుగా ఒక లక్షా 25 వేల మంది అప్పులు తెచ్చి, బంగారం కుదువబెట్టి డీడీలు చెల్లించారన్నారు. అందులో కేవలం 28 వేల యూనిట్లు మాత్రమే ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ఇంకా 97 వేల యూనిట్లు పంపిణీ చేయలేదన్నారు. తాము డీడీల రూపంలో రూ.546 కోట్లు చెల్లించగా.. రూ.472 కోట్ల విలువ గల యూనిట్లను మాత్రమే ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అంటే తమ డబ్బులను తమకే ఇచ్చిం దన్నారు. ఇంకా 97 వేల మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించి ఉన్నారని.. వారందరికీ గొర్రెల యూనిట్లు ఇవ్వాలని.. లేని యెడల వారి నగదును తిరిగి వారి బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బడంపేట మల్లేశం, ఉపాధ్యక్షులు మహేందర్, సంగారెడ్డి తాలూకా అధ్యక్షులు కొమురయ్య, కురుమ, ఆంజనేయులు మారేపల్లి, వెంకటేశం, రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'ఛలో పార్లమెంట్' కోసం ఢిల్లీ వెళ్లిన టీఎస్‌యూటీఎఫ్ నాయయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం(సీపీఎస్)ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని.. నూతన విద్యా విధానం-2020 ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేస్తూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేపు(శుక్రవారం) ఛలో పార్లమెంట్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నారు. కాగా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి సంగారెడ్డి జిల్లా నుంచి టీఎస్ యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు బుధవారం తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధి కారి టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి మీద మరొకరు నెపం వేసుకుంటూ సీపీఎస్ విధానం రద్దు చేయ కుండా మీనమేషాలు లెక్కిస్తున్నాయన్నారు. పీఎఫ్ ఆర్‌డిఏ చట్టం రద్దుచేసి.. సీపీఎస్ విధానాన్ని తొలగించి అందరికీ పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా ప్రజాస్వా మ్య స్ఫూర్తిని గాలికి వదిలేసి విద్యార్థులని డ్రాప్ అవుట్లకు పురికొల్పే విధంగా రాజ్యాంగ విరుద్ధ మైన అంశాలతో రూపొందించిన నూతన విద్యా విధానం 20-20 ని కేంద్ర ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని, దాని స్థానంలో ప్రజాస్వా మ్యం యుతంగా మరొక విద్యా విధానం రూ పొందించడానికి కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ధర్నాలో పాల్గొనడానికి సంగారెడ్డి జిల్లా నుండి 20 మంది టీఎస్ యూటీఎఫ్ కార్యకర్తలు ఢిల్లీకి బయల్దేరినట్టు చెప్పారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జ్యోతిలింగం, విష్ణు, నాగమణి, కృష్ణ, పూలమ్మ, హనుమాన్లు, రాము లు, చంద్రశే ఖర్,జనార్ధన్, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర ప్రయివేటు ఐటిఐ విద్యార్థులకు రక్త పరీక్షలు

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల గ్రామ పరిధిలోని వీరభద్ర ప్రయివేటు ఐటిఐ కళాశాల విద్యార్థులకు జనహిత సేవ ట్రస్ట్ మెడికల్ క్యాంపు ఇంచార్జి మధుకర్ ఆధ్వర్యంలో బుధవారం రక్త పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వస్తున్నటువంటి వ్యాధులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు రక్తపు పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రతీ విద్యార్థి హిమో గ్లోబిన్ తదితర ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లు పరిశీలించారని.. విద్యార్థు లు అనారోగ్యాలకు గురికాకుండా ఉండడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. ప్రతీ విద్యార్థి పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ వ్యాయామం తదితర శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఇంచార్జ్ సరిత, ప్రిన్సిపల్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా.. పని చేయాలి



నవతెలంగాణ-పాపన్నపేట

మెదక్ ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం పాపన్నపేట మండలంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ మన పార్టీకి ముఖ్యమైన ఎన్నికలు. భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలన్నారు. తనకు పాపన్నపేట మండలంతో తనకు అనుబంధం ఉందన్నారు. పదేళ్ల కింద పాపన్నపేట ఎలా ఉండేది... ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలన్నారు. ఎరువులకు, నీళ్లకు, కరెంట్‌కు ఎన్ని కష్టాలు పడ్డామో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రజల్లో ఉండి, అభివృద్ధి కోసం కృషి చేశారని, ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది కేసీఆర్, ఎమ్మెల్యేలుగా మన పార్టీ వాళ్లుంటే బాగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. బీఆర్ఎస్ గెలిచాక ఆసరా పింఛన్లు రూ.5 వేలు చేయబోతున్నామన్నారు. 'ఆసైండ్ ల్యాండ్స్‌కు పూర్తి హక్కులు ఇవ్వబోతున్నం. ఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల చికిత్స ఉచితంగా అందించబోతున్నాం. భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి. మోసపోతే గోస పడతాం. పదేళ్లలో ఎంతో మార్పు వచ్చింది. ఇంకా చేసుకుందాం.ఇందిరాగాంధీ వచ్చినప్పటి నుంచి జిల్లా చేస్తా అని మాట తప్పారు. సీఎం కేసీఆర్ కలను సాకారం చేశారు. ఎమ్మెల్యే పద్మ అభివృద్ధి చేశారు. విష ప్రచారాలు తిప్పికొట్టాలి. మెదక్‌లో గులాబీ జెండా ఎగరాలి. మంచి మెజారిటీతో ఎమ్మెల్యే పద్మను గెలిపించాలి' అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. రైతు సోములు, మండల రైతు సమన్వయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్లు ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కొండాపూర్

బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ చింతల్ గల ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో మండల మహిళా సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ దొంగ మాటలను మహిళలెవరూ నమ్మొద్దన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఐదేండ్లలో ఏ గ్రామానికి రాకుండా కేవలం పట్టణానికే పరిమితం అయ్యాడని ఎద్దేవా చేశారు. కాబట్టి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పి.. నిత్యం ప్రజా సేవలో ఉన్న చింతా ప్రభాకర్‌ను గెలిపించాలన్నారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తనను మహిళలందరూ నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ ప్రెసిడెంట్ పట్నం



మాణిక్యం మాట్లాడుతూ.. కేవలం ఎన్నికల సమయ ంలో మాత్రమే జగ్గారెడ్డికి ప్రజలు గుర్తుకువస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విట్టల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మీ రామ చందర్, జెడ్పీటీసీ పద్మావతి పాండు రంగం, ఎంపీటీసీలు పల్లె రాందాస్, సర్పంచ్ శివలీల జగదీశ్వర్, నర్సింలు, ప్రకా శం, సత్యానందం,శ్రీధర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, రుక్మొద్దీన్, అనిత నరిసింలు, ప్రేమానందం, రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు'



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిన్నారం మండలం కొడకంచి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్, మాజీ సర్పంచ్ పెంటా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ రావు తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ది కాలంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని 9వేల కోట్లతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దామని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీనీ ఆశీర్వదించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఉనికి కోసం పోరాటం చేసే పరిస్థితులు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, నాయకులు చంద్రా రెడ్డి, వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ శివరాజ్, పార్టీ అధ్యక్షులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సొంత భవనాలు నిర్మించాలి

నవతెలంగాణ-రాయపోల్

అంగన్వాడీలకు సొంత భవనాలు నిర్మించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక పోవడంతో సరైన సౌకర్యాలు లేక పిల్లలు ఎన్నో అవస్థలు పడుతున్నారని తెలిపారు. బుధవారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత నిర్బంధ విద్యను అందించడంలో విఫలమయ్యాయన్నారు. విద్యను ప్రైవేట్‌పరం చేసి ప్రభుత్వ పాఠశాలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఖాళీలు అనేకం ఉన్నా నియామకాలు చేపట్టడం లేదన్నారు. 12 సంవత్సరాల నుంచి సొంత భవనం లేక పక్కనే ఉన్న పాఠశాల వంట గదిని అంగన్వాడీ కేంద్రంగా వినియోగి



స్తున్నారని తెలిపారు. ఈ కేంద్రంలో 25 మంది పిల్లలకు సరైన నీటి సౌకర్యం, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నందున సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ విధివిధానాలపై పొలిటికల్ పార్టీలతో సమావేశం

నవతెలంగాణ-దుబ్బాక

ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం దుబ్బాక ఎన్నికల అధికారి కార్యాలయంలో నామినేషన్ వేయడంలో పాటించాల్సిన విధి విధానాలపై గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీలతో సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పలు సూచనలు చేశారు. నామి నేషనకు సంబంధించిన దరఖాస్తులు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో లభిస్తాయ న్నారు. నామినేషన్ వేసే సమయంలో రిటర్నింగ్ ఆఫీసర్ గదిలోకి ఐదుగురితో మాత్రమే రావాలన్నారు. ప్రతి కాలం పూర్తి చేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఎవరెవరికి ఇవ్వబడుతుందనేది వివరించారు. తహసీల్దార్ వెంకటరెడ్డి, పలువురు అధికారులు ఉన్నారు.



దళారుల బారిన పడి మోసపోవద్దు

నవతెలంగాణ-కొల్చారం

రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని కొల్చారం ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోతం శెట్టిపల్లి, వరిగుంతం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసు కువచ్చి రైతులు సరైన మద్దతు ధర పొందాల న్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి డిపిఎం జాన్ కెనడి, ఏపీఎం సుశీల్వ, వరిగుంతం సహకార సంఘం సీఈవో రాములు, పోతంశేట్టిపల్లి కార్యదర్శి అరుంధతి, సీసీ తనుజ తదితరులు పాల్గొన్నారు.



సంధ్యా-9359తో అధిక దిగుబడులు

నవతెలంగాణ-మిరుదొడ్డి

నూజివీడు వారి నూతన వరి వంగడం సంధ్యా-9359తో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆ కంపెనీ ప్రతినిధులు అన్నారు. భూంపల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో రవి అనే రైతు సాగు చేస్తున్న సంధ్యా 9359 వెరైటీ రకం వరి పొలాన్ని బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ కంపెనీ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సంధ్యా 9359 వరి సాగులో 300 నుంచి 350 వరకు గింజలు వచ్చి.. మంచి దిగుబడి వస్తుందన్నారు. అలాగే చీడ పీడలను సమర్థవంతంగా తట్టుకోవడమే కాకుండా.. నూకశాతం కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఈ పంట కాలం 130 రోజులు అని చెప్పారు. ఈ రకాన్ని ఖరీఫ్, రబీ రెండు సీజన్‌లో సాగు చేసుకోవచ్చు అన్నారు. ఈ పరిశీలనలో పలువురు కంపెనీ నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

ఓటర్‌లకు కళాబృందాలచే అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట



ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద ఓటర్ ప్రచార రథంతో స్వేప్ ఓటర్ చైతన్య కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో జగదీష్ చారి లు మాట్లాడుతూ జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు విలువల గురించి తెలియజేశామన్నారు. ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ రాజేందర్, ప్రోగ్రామ్ సూపర్వైజర్ ఐసిడిసి లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ మధుకర్, ఆంజనేయులు, కార్యదర్శులు నర్సింలు, ప్రశాంత్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో అధిష్టానం పునరాలోచించాలి

నవతెలంగాణ-నర్సాపూర్



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో పునరాలోచించాలని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసమ్మతి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డికి టికెట్ వచ్చి వారం రోజులు గడుస్తున్నా కాంగ్రెస్ నాయకులను ఎవరిని సంప్రదించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పార్టీ కోసం ఆలోచించకుండా తన సొంత స్వలాభాల కోసం ఆలోచించే వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. అధిష్టాన నిర్ణయం ప్రకారం ఆవుల రాజిరెడ్డిని ఉంచితే తామందరం కాంగ్రెస్ పార్టీ తరపున రెబల్ అభ్యర్థిని బరిలో నిలుపుతామని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రిజ్వాన్, పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు, అశోక్, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఉదయ్ కుమార్, అజ్మత్, నవీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే

నవతెలంగాణ-వెల్దుర్తి



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని బీజేపీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాసాయిపేట మండల బీజేపీ అధ్యక్షుడు వేణు అన్నారు. బుధవారం మాసాయిపేట మండల పరిధిలో రామంతపూర్ గ్రామంలో బీజేపీ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామంతపూర్ తాండ లింగారెడ్డిపల్లి మాసాయిపేట్ హకీంపేట్ అచ్చంపేట బొమ్మరం కొప్పులపల్లి తదితర గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

అన్ని వర్గాల చూపు కాంగ్రెస్ వైపే

నవతెలంగాణ-టేక్మాల్



మండలంలోని హసన్ మహమ్మద్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు వాగ్దానాలను ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల చూపు కాంగ్రెస్ వైపే వుందని, బిఆర్ఎస్ మేనిఫెస్టో బూటకమని ప్రజలే గుర్తిస్తున్నారన్నారు. ఈ సారి దామోదర్ రాజనర్సింహ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భక్తుల కిషోర్, కో ఆప్షన్ నెంబర్ షేక్ మజార్, ఆశీలి సాగర్, చంద్రమోహన్ రెడ్డి, ఆకులపల్లి పాపయ్య, మహేష్ గౌడ్, దండు కాంతం, సల్ల అనిల్, చల్ల నర్సింలు,శివ గౌడ్, ఎర్రోళ్ల ప్రవీణ్, సాయి శేషు గౌడ్, కుష్టి పోచయ్య, శివచందర్, దుర్గయ్య, నీలగిరి రాజు, రవి, ఎక్కిళ్ళ రాములు, బానోతు లాలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోహిత్ రావు పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు 27వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ రావు విజయం సాధించాలని ఎల్లమ్మ దేవతకు మొక్కుకున్నామన్నారు. మండల మైనార్టీ అధ్యక్షుడు మసూద్ మాట్లాడుతూ రోహిత్ రావు విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. మండల అధ్యక్షుడు మారుతి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఉపాధ్యక్షులు అందే స్వామి, మండల సేవాదళ్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జాల శ్రీకాంత్ ,బొమ్మెన మల్లేశం, రమేష్ , నస్కల్ అజయ్, పంజా బాబు, సురేష్ దేవేందర్, సిహెచ్ వెంకటేష్, లింగ స్వామి, జీడి భూమా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ నేతలు

మెదక్‌లో ఎత్తేసిన పోలీస్ చెక్ పోస్టులు
కాంగ్రెస్ నేతలు సురేందర్ గౌడ్, జీవన్ రావు
నవతెలంగాణ-మెదక్



బీఆర్ఎస్ నేతలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నేతలు సురేందర్ గౌడ్, జీవన్ రావు పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ బీఆర్ఎస్ నేతలు సిద్దిపేటకు గులాంగా మారారని తెలిపారు. మెదక్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు తరలివెళ్లిన విషయంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నట్లు బీఆర్ఎస్ నేతల సవాల్‌కు ప్రతి సవాల్ విసిరారు. మెదక్ నుంచి 18 ప్రభుత్వ కార్యాలయాలు పోయినా సోయిలేని సన్యాసులు, దద్దమ్మలు మెదక్ బీఆర్ఎస్ నాయకులని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయంలోనే రైల్వే లైన్‌కు జీవో వచ్చిందని, మెదక్ జిల్లా కేంద్రం పాతదే అని తెలిపారు. ఘనపురం ఆనకట్ట 100 కోట్ల ప్యాకేజీ తీసుకొని భూసేకరణ పనులు కూడా ప్రారంభం కాలేదన్నారు. మెదక్ అభివృద్ధిని 20 ఏళ్ల వెనక్కి నెట్టేశారన్నారు. మెదక్‌లో ఎన్నికల ప్రచారం జరుగుతుందని, ఎన్నికల నియమావళి అమల్లో ఉందని చెప్తున్న పోలీసులు, కలెక్టర్ కాంగ్రెస్ నాయకులను మాత్రమే కట్టుదిట్టం చేస్తారా అని ప్రశ్నించారు. మెదక్‌లో పోలీసు చెక్ పోస్టులు ఎత్తేశారని, అర్ధరాత్రి పక్క నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నేతలకు సంబందించిన డబ్బుల సంచులు మెదక్‌కు వస్తుంటే పోలీసులు కనీసం ఒక్క లక్ష పట్టుకొని సీజ్ చేసిన పరిస్థితి లేదని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తు కండువాలు వేసుకొని పత్రిక సమావేశం నిర్వహించిన మున్సిపల్ ఛైర్మెన్ చంద్రపాల్, ఇతర నాయకుల పై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను పార్టీ ఆఫీస్‌గా మార్చడం పట్ల అధికారుల పాత్ర ఉందని ఆరోపించారు. ఉద్యమ ద్రోహి వెన్నుపోటు పొడిచిన చంద్రపాల్ పక్కన మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ఉండటం చాలా బాధాకరమైన విషయమన్నారు.అప్పట్లో విజయ శాంతికి వెనుపోటు పొడిచారని, ఆ తరువాత పట్లోల్ల శశిధర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి అన్నదమ్ముల మధ్య వైరం పెట్టారని విమర్శించారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి నిందితులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే హై కోర్టులో తామే పిల్ దాఖలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు శేఖర్, రాజలింగం, కాంగ్రెస్ నాయకులు హఫీజ్, దయాసాగర్ తదితరులు ఉన్నారు.

ఏ హెూదాతో రోహిత్ పోటీ చేస్తున్నారు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్
నవతెలంగాణ-మెదక్



వార్డు మెంబర్‌గా కూడా పోటీ చేసే అర్హత లేని మైనంపల్లి రోహిత్ ఏ హెూదాలో ఎమ్మెల్యే పదవికి పోటీ చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వారసత్వ పదవుల కోసం పాకులాడుతున్నారని పేర్కొన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయా గార్డెన్స్‌లో నియోజకవర్గ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా తన కొడుకు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తన కొడుకు కేటీఆర్ ను సీఎం చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ గ్రామగ్రామాన చాప కింద నీరులా విస్తరిస్తుందన్నారు. కేంద్రం నిధులతో తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో మెదక్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ఎలాంటి అభివృద్ధి చేయని పద్మా దేవేందర్ రెడ్డికి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎన్ఎస్ఎఫ్, ట్యాంక్ బండ్, రింగ్ రోడ్డు వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. మంత్రి హరీశ్ రావు పద్మను, కేటీఆర్ రోహిత్‌ను గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎవరు గెలిచినా కొనసాగేది బీఆర్ఎస్ పాలీలోనే అని వ్యాఖ్యానించారు. ప్రజలు ఈ విషయాలను గమనించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి పంజా విజయ్ కుమార్, నాయకులు నందారెడ్డి, పరిమిత, నాయిని ప్రసాద్, మధు, ప్రభాకర్, రంజిత్, సుధాకర్, వీణ, మురళి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ కోవర్టుకు నర్సాపూర్ కాంగ్రెస్ టిక్కెట్ తగదు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి
నవతెలంగాణ-కొల్చారం



వాట్సాప్ లీడర్, బీఆర్ఎస్ కోవర్టు ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ కాంగ్రెస్ టిక్కెట్ కేటాయించడం సరికాదని కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళుగారి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకుడు పుల్లబోయిన మల్లేశంలు అన్నారు. బుధవారం కొల్చారం మండలం చిన్నఘనపూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో ఎలాంటి గుర్తింపు లేని రాజిరెడ్డికి కాంగ్రెస్ టిక్కెట్ కేటాయించడం వల్ల కార్యకర్తలు అయోమయ స్థితిలో ఉన్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజాధారణ ఉన్న వ్యక్తులను గుర్తించి నర్సాపూర్ టిక్కెట్టు బీసీలకు కేటాయించాలన్నారు. దీంతో కాంగ్రెస్ గెలుపు సులువవుతుందన్నారు. ప్రజల్లో గుర్తింపు ఉన్న పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్‌లకు టిక్కెట్ కేటాయిస్తున్నారన్న సమయంలో లాబీయింగ్ ద్వారా టికెట్ పొందిన ఆవుల రాజిరెడ్డి గత వారం రోజులుగా కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం, నియోజకవర్గంలో జోష్ కనిపించకపోవడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. వెంటనే అధిష్టానం తమ నిర్ణయాన్ని పునరాలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న ఘనపూర్ సహకార సంఘం డైరెక్టర్ పులబోయిన మల్లేశం, యువజన కాంగ్రెస్ కొల్చారం మండల అధ్యక్షులు దర్జీ రాజు, ఎన్ఎస్ యూఐ మండల శాఖ అధ్యక్షులు నవీన్, నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

దాన్ ఉత్సవ్ 2023 ముగింపు వేడుకలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



హైదరాబాద్ శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో గల ఫ్రెండ్స్ అనాథ ఆశ్రమానికి జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్ చేయూత అందించింది. దాన్ ఉత్సవ్ (జాయ్ అఫ్ గివింగ్ వీక్) ముగింపు వేడుకల కార్యక్రమంలో భాగంగా అనాథ ఆశ్రమంలో ఉన్న అనాథ పిల్లలు 80 మందికి రాత్రి భోజనానికి బోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రతినిదులు వెంకట రమణ, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్ పట్నాయక్, నీలీష్ కూమార్ సింగ్, చరణ్ కుమార్, ద్విజెందేర్ విచ్చేసి దాన్ ఉత్సవ్ 2023 కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఏటా అక్టోబర్ మాసంలో సంస్థలో పనిచేసే సిబ్బంది తమ జీతాల నుంచి కొంత మొత్తన్ని సేకరించి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2023 సంవత్సరం దాన్ ఉత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా దాదాపుగా 10 సేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గుడ్ సమారిటన్ ఇండియా ఫౌండర్ జార్జ్ రాకేష్ బాబు, ఫ్రెండ్స్ అనాథ ఆశ్రమం ఇంచర్జ్ రంజిత్ జి.యం.ఆర్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్టు ఫౌండేషన్ ఇన్చార్జి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎమ్మార్ పోచంపల్లి లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు వెంకట రమణ, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్ పట్నాయక్, నీలేష్ కుమార్, ద్వీజెందర్, రక్షా ఏ.యస్.ఓ చరణ్ కుమార్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రతినిది శ్రీనివాస్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, బాలబాలికలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు

మైనంపల్లి రోహిత్
నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధిలోని జప్తి శివనూర్, కాశ్య తండా, సంకాపుర్, సంకాపుర్ తండా, కాస్లాపుర్ గ్రామాల్లో మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో యువత, ఆడపడుచులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. రోహిత్ పుట్టినరోజు సందర్భంగా కేక్‌లు కట్ చేసి, బాణాసంచా కాల్చి రోహిత్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇరవై సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లిందని, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, దాచుకోవడం దోచుకోవడమే బీఆర్ఎస్ ఎజెండా అని, ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. మెదక్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా రోహిత్ హనుమంతుని దేవాలయం, చర్చ్ , ఇస్మాయిల్ షా ఖాద్రీ దర్గాలను కూడా సందర్శించి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, ఎంఎస్ఎస్ఓ చైర్మన్ రుకముద్దిన్, ఎండీ గౌస్, ఎస్సి సెల్ గోవర్ధన్, శంకరంపేట్ సర్పంచ్ రాజీ రెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ గంగా నరేందర్, మేడి గణేష్, కామరం మాజీ సర్పంచ్ సుధాకర్, పల్లె రాంచందర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష

- సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా గజ్వేల్ నియోజకవర్గము
- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలే మళ్లీ మూడోసారి అధికారంలోకి వచ్చేలా చేస్తాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి బీఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయని వారి జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన తెలంగాణ సంక్షేమ పథకాలను కాపీ కొట్టి కేంద్ర ప్రభుత్వం దేశములో అమలు చేస్తున్నారన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల్లో నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రులు, దేశ ప్రధాన మంత్రులు మారినా ప్రజల కనీస అవసరాలు తీర్చలేకపోయారని, తాగునీరు ఇవ్వలేకపోయారని కాంగ్రెస్, బీజేపీల స్వార్థ రాజకీయాలకు ప్రజలు బలి కావొద్దన్నారు.70 ఏళ్లలో గ్రామాలలో జరగని అభివృద్ధి, నేడు పల్లెల్లో వెల్లువిరుస్తుందని ఈరోజు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరు ఆలోచించి మంచి మెజార్టీతో కేసీఆర్ గారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం,



ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల సమన్వయ సమితి సభ్యులు పండరి రవీందర్ రావు, ఎంపీటీసీ అశోక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, దయాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, బాస్కర్ రెడ్డి, చిన్న మల్లయ్య, నాయకులు రమేష్ గౌడ్, వేణు మనోహర్ రావు, బాస్కర్, శివ కుమార్, నరేష్, ముకేష్, వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటమి తప్పదు

నవతెలంగాణ-గజ్వేల్

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటమి తప్పదని, కేసీఆర్ చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు క్షేమమని హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నేత, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా రాష్ట్రంలో అభివృద్ధిని చూసిన పేద వర్గాలు కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని 9 ఏండ్లలో చేసి చూపించిన కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం మరింత పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. అంతే కాకుండా దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండలాల బాధ్యులు దాసరి నరేష్ ముదిరాజ్, మామిళ్ళ కృష్ణ ముదిరాజ్, కొంటెమైన నర్సింలు ముదిరాజ్, జోగిని రవి ముదిరాజ్, శ్రీరాం, నర్సింలు ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ ముదిరాజ్, జీరా రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమన్యాయం

నవతెలంగాణ-బెజ్జంకి

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రజాధనం దోపిడీకి గురవుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజలందరికి సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రంగోని రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో రంగోని రాజు స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మండల నాయకుడు కనగండ్ల తిరుపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోతో కనగండ్ల తిరుపతి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనతో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోకుండా మళ్లీ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ ను భారీ మేజారిటీతో గెలిపించి బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కనగండ్లసతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన బీజేపీ మండలాధ్యక్షుడిగా కొలిపాక రాజు

నవతెలంగాణ-బెజ్జంకి

నూతన బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడిగా మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన కొలిపాక రాజు నియమకమయ్యారు. బుధవారం కరీనగర్ బీజేపీ జిలాధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి జిల్లా కార్యలయంలో కొలిపాక రాజుకు నియమకపత్రమందజేశారు. తనపై నమ్మకంతో బీజేపీ మండలాధ్యక్షుడిగా నియమకానికి సహకరించిన బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్, జిల్లాధ్యక్షులు క్రిష్ణారెడ్డి, దూది శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ జగన్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మండల నాయకులకు కొలిపాక రాజు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజు ధీమా వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

- మండల యాదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునురు మండలం రాజగోపాల్ పేట్ గ్రామానికి చెందిన మొగిళ్ళ మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారిది నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షుడు వడితం కిరణ్ కుమార్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని బరోసానిచ్చారు. మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండెల్లి రాజయ్య, పరమాండ్ల మల్లేశం, యాదవ సంఘం ఫంక్షన్ హాల్ డైరెక్టర్ రవి, యాదగిరి, మహేష్, అశోక్, హరీష్, బాగు ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి

నవతెలంగాణ-మిరు దొడ్డి

ప్రమాదవశత్తు మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల యువకుడు కాస కళ్యాణ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని పిఎసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ సూకూరు లింగం కాస కిష్టయ్య తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డుల్లో, మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి సెర్ప్, పీఎసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ, దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, ఏపీఎం దాకయ్య, పీఏసీఎస్ సీఈవో మాస్తి మోహన్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్వింటల్ వరి ధాన్యం ఏ-గ్రేడ్ రూ.2203, సాధారణ రకానికి రూ.2183 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కమిటీ సభ్యులకు రైతులు సహకరించి గ్రామాల్లోని వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో కేంద్రాలు నిర్వహించుకోవాలని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ఆరబెట్టుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు పి.ఆనందం, డి.నర్సింలు, టీ.పర్శరాములు, సిహెచ్ పర్శరాములు, ఏఈఓ సురేందర్, ఆయా గ్రామాల పంచాయితీ సెక్రటరీలు, వివోఏలు, కొనుగోలు కమిటీ సభ్యులు, కరుణాకర్ పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

నవతెలంగాణ-కొండపాక

సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మీరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు బుధవారం రోజున కుక్కునూరుపల్లి మండలం లక్దారం గ్రామంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఎన్ఆర్ఐజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్దుల రవీందర్‌తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గం దశ దిశ మార్చి గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వలన ఈ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు వచ్చిందన్నారు. అభివృద్ధిలో దేశానికే తెలంగాణ దిక్సూచి అని అన్నారు. సీఎం కేసీఆర్ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, సర్పంచులు కందూరి కనకవ్వ, ఐలయ్య, బచ్చలి మహిపాల్, కోల శ్రీనివాస్, కిరణ్ కుమార్ చారి, కనక య్య ఎంపీటీసీలు హరిత సంతోష్ రెడ్డి, భూమలు గౌడ్, కొండపోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ్ రాజు నరేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు లెగిశెట్టి కనకయ్య, పాలశంకర్ మధు సూదన్ రెడ్డి, తూమ్ మహేందర్, రమేష్ రెడ్డి, బుషి బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య పాల్గొన్నారు.

మా పెద్ద కొడుకు కేసీఆర్‌కు మా ఓటు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని కొండపోచమ్మ ఆలయంలో బుధవారం రాష్ట్ర ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం జంగారెడ్డిపల్లి, తిగుల్ నర్సాపూర్, గ్రామాల్లో గడప గడపకు ప్రచారాన్ని చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. మహిళల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి బొట్టు పెడుతూ మహిళలను బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా బీఆర్ఎస్ పార్టీకే ఎక్కడ లేని ఆదరణ ఉన్నది అనీ ముసలి వాళ్ళు కేసీఆర్ మా పెద్ద కొడుకు మాకు పెన్షన్ ప్రతి నెల ఇస్తుండు మా ఓటు కేసీఆర్ కు మాత్రమే వేస్తం అని అంటున్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ బాలేశం గౌడ్, మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాచర్ల నరేష్, కో ఆప్షన్ ఎక్బల్, రైతు బంధు అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కావ్యదర్గయ్య, సర్పంచ్లు రజిత రమేష్, యాదవ రెడ్డి, రాజేశ్వర రవి, చంద్రశేఖర్, సత్యం, రాజు, కుమార్, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుధ్ధ నాగరాజు, మాజీ సర్పంచ్ కొంపెల్లి కర్ణాకర్, కొండపోచమ్మ డైరెక్టర్లు, పీఏసిఎస్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంచర్ల స్వామి పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ల ఓటమే లక్ష్యం

- కార్యకర్తలకు పిలుపునిచ్చిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కేంద్రంలో బీజేపీ, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలను ఓటమి దశలో సీపీఐ కార్యకర్తలు పని చేయాలని సీపీఐ నాయకులు మల్లేష్ కార్యకర్తలు పిలుపునిచ్చారు. బుధవారం మడత , రాములపల్లి, మహ్మదపూర్, నాగారం, గాంధీనగర్, బంజేరుపల్లిలో సీపీఐ కార్యకర్తలతో మండల నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పేదల సంక్షేమం కోసం పని చేయలేదన్నారు. ఓట్ల కోసం గ్రామాల్లో తిరుగుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నాయలకులను నిలదీయాలన్నారు.

పోతగల్ల లింగం మరణం ఉద్యమానికి తీరని లోటు

- మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సియర్ నాయకులు పోతగల్ల లింగం ఇటీవల మరణించారు. వారి కుటుంబసభ్యులను ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించి లింగం చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగం మరణం ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. రెండు దశాబ్దాలపాటు ఉద్యమానికి ఎంతో కట్టుబడి, విలువలతో కూడిన నిబ్బధతతో పనిచేశారు అని కొనియాడారు. లింగం సేవలను జాతి ఎప్పుడు మరిచిపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంజ్రాతి కృష్ణ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు చేబార్తి యాదగిరి, బెల్లీ శ్యామల, నాగభూషణం, సల్ల శ్రీనివాస్, డాకాని కుమార్, పోచయ్య, రమేష్, గంగదర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చాడ వెంకటరెడ్డిని కలిసిన పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు ఏఐసీసీ అధిష్టానం అవకాశం కల్పించడంతో సీపీఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డిని బుధవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు ఇవ్వలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంత ప్రజా సమస్యలపై చాడ వెంకట్ రెడ్డితో చర్చించినట్లు చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సహకరించాలని కోరారు. హుస్నాబాద్ లో కాంగ్రెస్ మద్దతు ఇస్తారని పొన్నం ఆశిస్తున్నట్లు తెలిపారు.

మల్లన్నను దర్శించుకున్న కొమ్మూరి అరుణ

నవతెలంగాణ-కొమురవెల్లి: కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమణి కొమ్మూరి అరుణ బుధవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జనగామ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని స్వామి వారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, సార్ల లింగం, మేడికుంట శ్రీనివాస్, ఏర్పుల రాజు పాల్గొన్నారు.

మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే

నవతెలంగాణ-నంగునూరులో: మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే అంటూ నంగునూరు మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు తీర్మాన పత్రాలను బుధవా రం మండల నాయకులకు అందజేశారు. గ్రామంలో సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య ఆధ్వర్యంలో రెడ్డి, ముదిరాజ్, గౌడ, యాదవ, వడ్డెర, ఏకలవ్య, బేడ బుడగ జంగాలు, రజక, శాలి వాహన కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానాలను బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలకు అందజేశారు.

ప్రజల పార్టీ డీఎస్పీ

- ఎమ్మెల్యే అభ్యర్థి సదన్ మహరాజ్

నవతెలంగాణ-అక్కన్నపేట: గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చెయ్యకుండా ఓట్లు అడిగే నైతిక అర్హత ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు లేదని ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సదన్ మహరాజ్ విమర్శించారు. బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష ఎకరాలకు నీరు అందించే గొప్ప ప్రాజెక్టని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇంతవరకు పూర్తి చెయ్యకపోవడం ఆయన అసమర్థ పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రాజెక్టు కింద బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ఎంత భూమి ఉందో చెప్పాలన్నారు. ప్రాజెక్టు కింద అనగారిన కులాలకు 90శాతం భూమిలే లేవని భూమి లేని వారికి ఏ విధంగా న్యాయం జరుగుతుందో చెప్పాలన్నారు. ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజల్ని అభ్యర్థించారు. ఎన్నికల ఇంచార్జ్ తాళ్ల నరేష్, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ సతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల నరేష్, అంజి బాబు, శంకర్ పాల్గొన్నారు.